Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622

ప్రజా TV PRAJA TELEVISION The People's Favour

మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి 8309979541

ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 122 | హైదరాబాద్ | మంగళవారం 24 మార్చి 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



బీజేపీ అసెంబ్లీ ముట్టడి

## ఉద్రిక్తం

పోలీసుల కళ్లుగప్పి అసెంబ్లి గేటు వద్దకు ఆటోలో వచ్చిన రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు

కాంగ్రెస్ వైఫల్యాలపై కార్యకర్తలతో ఆందోళన

అరెస్టు చేసిన పోలీసులు

రైతు భరోసా, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై రాజీలేని పోరాటం

రాంచందర్‌రావు

2లో

# ఫార్ములా ఈ--రేస్ కేసులో చార్జిషీట్?



మాజీ మంత్రి కేటీఆర్, సీనియర్ ఐఏఎస్ అర్వింద్ కుమార్ సహా ఐదుగురిపై అభియోగాలు

హెచ్ఎండీఏకు చెందిన రూ. 55 కోట్లు దుర్వినియోగం చేశారన్న ఏసీబీ

కోర్టు పరిశీలనలో చార్జిషీట్..

అనంతరం మొదలు కానున్న కేసు విచారణ

**హైదరాబాద్, మార్చి 23 (ప్రజాతీర్పు):** ఫార్ములా--ఈ రేస్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏసీబీ అధికారులు చార్జిషీట్ దాఖలు చేసినట్లు తెలిసింది. ప్రధాన నిందితుడిగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై అభియోగాలు మోపుతూ నాంపల్లి కోర్టులో ఏసీబీ చార్జిషీట్ దాఖలు చేసినట్లు సమాచారం. అలాగే ఏ2గా సస్పెన్షన్‌లో ఉన్న సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బి. లక్ష్మీనర్సింహారెడ్డి (బీఎల్ఎన్ రెడ్డి), ఏ4గా స్పోర్ట్స్ కన్సల్టెంట్ కిరణ్ మల్లేశ్వరరావు, ఏ5గా యూకేకు చెందిన ఎఫ్ఈఓ సంస్థలను చేర్చింది. హెచ్ఎండీఏ బోర్డుకు చెందిన రూ. 55 కోట్లను విదేశీ సంస్థలకు నిందితులు మళ్లించినట్లు ఏసీబీ పేర్కొంది. దాదాపు వెయ్యికిపైగా పత్రాలు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన పత్రాలను కోర్టుకు సమర్పించింది. ఈ చార్జిషీట్‌ను కోర్టు పరిశీలిస్తోంది. పత్రాల పరిశీలన అనంతరం విచారణకు స్వీకరించనుంది. ఆ తరువాత కేటీఆర్ సహా నిందితులంతా కోర్టు విచారణకు హాజరుకావాల్సి ఉంటుంది. ఇప్పటికే కేటీఆర్ ప్రాసిక్యూషన్ చేసేందుకు గత గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఐఏఎస్ అర్వింద్‌కుమార్ ప్రాసిక్యూషన్‌కు కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ నుంచి అనుమతి లభించడం తెలిసిందే. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2022 ఫిబ్రవరిలో హుస్సేన్ సాగర్ వద్ద ఫార్ములా-ఈ కార్ రేస్ పోటీలు నిర్వహించారు. ఆ సమయంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా నిబంధనలు ఉల్లంఘించి

- మిగతా 2వ పేజీలో



నష్టపోయే వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తాం. విద్య, వైద్యం వంటి సదుపాయాలు కల్పిస్తాం. బఫర్ జోన్‌లో ఉండే వారికి ఏ రకంగా సహాయం అందించాలో అందిస్తాం. రాజకీయ ప్రయోజనాల కోసం మిమ్మల్ని ఉసిగొల్పే వాళ్ల ఉచ్చులో పడొద్దు. రాజకీయ పార్టీలు కూడా ప్రజల్లో అపోహలు సృష్టించకూడదు. అందరం కలిసి హైదరాబాద్ నగరాన్ని అద్భుతంగా అభివృద్ధి చేసుకుందాం..

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

# ప్రజలకు నష్టం చేయం

## మూసీ పరీవాహక ప్రాంత ప్రజలకు పునరావాసం కల్పిస్తాం: సీఎం రేవంత్

వసతులు ఏర్పాటు చేసి తరలిస్తాం

ఉసిగొల్పే వాళ్ల ఉచ్చులో పడొద్దు..

పార్టీలు అపోహలు సృష్టించకూడదు

మీరు సలహాలు ఇస్తే తప్పకుండా పరిగణనలోకి తీసుకుంటాం..

అందరం కలిసి హైదరాబాద్‌ను అద్భుతంగా అభివృద్ధి చేసుకుందాం

శాసనమండలిలో ముఖ్యమంత్రి

**హైదరాబాద్, మార్చి 23 (ప్రజాతీర్పు):** 'మూసీ పరీవాహక ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలెవ్వరికీ నష్టం చేయం. నిరాశ్రయులను చేయం. పునరావాసం కల్పిస్తాం. మెరుగైన వసతులు ఏర్పాటు చేసి తరలిస్తాం. ప్రాజెక్టును నిర్మిస్తూనే అక్కడ నష్టపోయే వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తాం. విద్య, వైద్యం వంటి సదుపాయాలు కల్పిస్తాం. బఫర్ జోన్‌లో ఉండే వారికి ఏ రకంగా సహాయం అందించాలో అందిస్తాం. రాజకీయ ప్రయోజనాల కోసం మిమ్మల్ని ఉసిగొల్పే వాళ్ల ఉచ్చులో పడొద్దు. రాజకీయ పార్టీలు కూడా ప్రజల్లో అపోహలు సృష్టించకూడదు. అందరం కలిసి హైదరాబాద్ నగరాన్ని అద్భుతంగా అభివృద్ధి చేసుకుందాం..'అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీలు మహేశ్‌కుమార్‌గౌడ్, అద్దంకి దయాకర్ సోమవారం శాసనమండలిలో అడిగిన ప్రశ్నకు సీఎం సుదీర్ఘంగా సమాధానమిచ్చారు.

'మూసీ ప్రాజెక్టును ఆపాలన్న ఆలోచన నుంచి బయటకు రండి. ముందుకు

- మిగతా 2వ పేజీలో



పరిస్థితిని నిశితంగా

# పరిశీలిస్తున్నాం

యుద్ధ ప్రభావం ఎన్నో సవాళ్లను తీసుకొచ్చింది

గల్ఫ్‌లో భారతీయుల రక్షణకు చర్యలు

పశ్చిమాసియా నుంచి 3.75 లక్షల మంది భారతీయులను రప్పించాం

ఇంధన భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం

41 దేశాల నుంచి కొనుగోలు: ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, మార్చి 23: పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధ పరిస్థితులను ఎప్పటికప్పుడు నిశితంగా పరిశీలిస్తున్నామని, ప్రజల జీవితాలపై యుద్ధం తీవ్ర ప్రభావం చూపుతున్నదని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు. యుద్ధ పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయని,

- మిగతా 2వ పేజీలో



సర్కారు వారి మెట్రో

# 31 నుంచే!

యాజమాన్య బదిలీకి పూర్తయిన ఏర్పాట్లు

హైదరాబాద్ సిటీ, మార్చి 23 : మెట్రో రైలు మరికొద్ది రోజుల్లోనే రాష్ట్ర ప్రభుత్వం చేతికి రానుంది. హైదరాబాద్ మెట్రో రైలు స్వాధీనానికి సంబంధించిన ప్రక్రియలన్నీ దాదాపు పూర్తయ్యాయి. ఈ నెల 31 నుంచి

- మిగతా 2వ పేజీలో



# ట్రంప్ యూటర్న్

ఇరాన్‌తో చర్చల మంత్రం..

యుద్ధానికి ఐదురోజుల హాల్ట్

గౌరవ నేతలతో చర్చలు జరుగుతున్నాయన్న ట్రంప్.. ఇదంతా కుట్రేనన్న ఇరాన్

చర్చలు జరగడం లేదని స్పష్టీకరణ

అమెరికా, ఇజ్రాయెల్ చిత్తుగా ఓడిపోయాయని ఎద్దేవా

ట్రంప్ ప్రకటనతో దిగిన క్రూడాయిల్ ధరలు

వాషింగ్టన్, మార్చి 23: హోర్ముజ్ జలసంధిని తెరవకపోతే ఇరాన్ విద్యుత్ కేంద్రాలపై భీకర దాడులు చేస్తామని 48 గంటల అల్టిమేటం జారీచేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరుసటి రోజే మాట మార్చారు. ఇరాన్‌తో

- మిగతా 2వ పేజీలో

# ఐదు డీఏలు ఎప్పుడిస్తారు?



ఇప్పటికీ పీఆర్సీ లేదు

రిటైర్డ్ ఉద్యోగుల వెతలు అంతా ఇంతా కాదు

నిధులు లేవా?.. మనసు లేదా?

మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, మార్చి 23: దేశంలోని ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణ లో ప్రభుత్వ ఉద్యోగుల కు ఏకంగా ఐదు డీఏలు పెండింగ్‌లో పెట్టారని, అవి ఎప్పటిలోగా చెల్లిస్తారో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క సూటి గా సమాధానం చెప్పాలని మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు. సోమవారం అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన మాట్లాడుతూ.. డిప్యూటీ సీఎం నా ప్రశ్నలకు దాటవేసే ప్రయత్నం చేస్తున్నారని, ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై స్పష్టంగా సమాధానమివ్వాలని డిమాండ్‌చేశారు. పీఆర్సీ కమిటీకి మార్చి 31, 2026 వరకు పొడిగించారని, ఆ గడువు ముగియడానికి ఇంకో వారం, ఎనిమిది రోజులు మాత్రమే ఉన్నదని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోగా కొత్త పీఆర్సీ ఇస్తామని ఎలక్షన్ మ్యాని ఫెస్టోలో చెప్పారని, రెండున్నరేండ్లు కావొస్తున్నా ఇప్పటివరకు పీఆర్సీ లేదు.. మళ్లీ పొడిగిస్తారా అని ప్రశ్నించారు. కనీసం ఇప్పుడైనా రిపోర్ట్ తీసుకుని ఉద్యోగులకు

- మిగతా 2వ పేజీలో



2లో

నలభై ఏళ్ల బంధానికి

# తెగతెంపులు

## నేడు జీవన్ రెడ్డి రాజీనామా

ఏప్రిల్ మొదటి వారంలో గులాబీ గూటికి

# సర్కారు వారి మెట్రో 31 నుంచే!

(మొదటి పేజీ తరువాయి)

మెట్రో రైలును నడిపించేందుకు సర్కారు సిద్ధమైంది. నష్టాలతో సతమతమవుతున్నామని, మెట్రో రైలు నిర్వహణ నుంచి తప్పుకొంటామని నాలుగైదేళ్లుగా ఎల్అండ్టీ సంస్థ చెబుతోంది. ఇదే విషయాన్ని గత సెప్టెంబరులో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా.. సుదీర్ఘ చర్చల తర్వాత ఎల్అండ్టీ వివిధ బ్యాంకుల నుంచి తీసుకున్న రూ.13 వేల కోట్ల రుణంతో పాటు సంస్థ ఈక్విటీ వాటా రూ.2 వేల కోట్లను చెల్లించేందుకు అంగీకరించింది. ఎల్అండ్టీ నుంచి మెట్రో రైలును టేకోవర్ చేసిన తర్వాత ఎలాంటి మార్పులు లేకుండానే ప్రభుత్వం కార్యకలాపాలను నిర్వహించనుంది.

# ఫార్ములా ఈ-రేస్ కేసులో చార్జిషీట్?

(మొదటి పేజీ తరువాయి)

హెచ్ఎండీఏకు చెందిన రూ. 54.89 కోట్లను విదేశీ కంపెనీ ఖాతాల్లోకి మళ్లించారన్నది ఈ కేసులో ప్రధాన ఆరోపణ. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక హెచ్ఎండీఏ నిధుల దుర్వియోగంపై ఎంఏయూడీ ప్రిన్సిపల్ సెక్రటరీ ఐఏఎస్ దానకిషోర్ 2024 డిసెంబర్ 18న ఏసీబీకి ఫిర్యాదు చేశారు.

ఈ ఫిర్యాదు ఆధారంగా డిసెంబర్ 19న ఏసీబీ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. దీంతో గత ప్రభుత్వంలో మున్సిపల్ మంత్రిగా పనిచేసిన కేటీఆర్ను ప్రధాన నిందితుడిగా, అప్పటి పురపాలన, పట్టణాభివృద్ధి ప్రత్యేక సీఎస్గా ఉన్న అర్వింద్ కుమార్ను రెండో నిందితుడిగా, హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బి.లక్ష్మీనర్సింహారెడ్డిని మూడో నిందితుడిగా చేర్చింది. ఈ ముగ్గురితోపాటు ఫార్ములా--ఈ కార్ రేసింగ్ ఆర్గనైజర్, గ్రీన్కో ఏస్ నెక్స్ట్జెన్ ఎండీ చలమలశెట్టి అనిల్కుమార్, ఫార్ములా--ఈ ఆపరేషన్స్ సంస్థ ప్రతినిధులను ఏసీబీ విచారించింది.

# పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సంక్షోభం భారత్కు ఆర్థిక, జాతీయ భద్రత, మానవతా పరమైన సవాళ్లను సృష్టిస్తోందన్నారు. సోమవారం ఆయన లోక్సభలో మధ్యప్రాచ్యంలో యుద్ధం గురించి ప్రసంగించారు. దేశానికి ఇంధన సరఫరా ఎలాంటి అంతరాయాలు లేకుండా కేంద్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. భారత్కు అవసరమైన ముడిచమురు, గ్యాస్, ఎరువులు వంటివి పెద్ద మొత్తంలో హర్మ్యాజ్ జలసంధి నుంచే వస్తాయని, యుద్ధం కారణంగాఈ మార్గంలో నౌకల రాకపోకలు సవాలుగా మారాయన్నారు. అయినప్పటికీ ఇంధన సరఫరాలపై తీవ్ర ప్రభావం పడకుండా కేంద్రం అన్ని చర్యలు తీసుకుంటుందని మోదీ పేర్కొన్నారు. పశ్చిమాసియాలో కోటి మందికిపైగా భారతీయులున్నారని, వారి రక్షణకు చర్యలు చేపట్టామని ప్రధాని లోక్సభకు వెల్లడించారు.మూడు వారాలుగా యుద్ధంకొనసాగుతోందన్న ప్రధాని మోదీ.. భారత్ ఇంధన అవసరాలను పశ్చిమాసియా తీరుస్తోందన్న విషయాన్ని గుర్తు చేశారు.

పశ్చిమాసియాలో కోటి మందికిపైగా భారతీయులు ఉన్నారని, గల్ఫ్లో ఉన్న భారతీయుల రక్షణకు చర్యలు చేపట్టామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. 24 గంటలూ కంట్రోల్ రూమ్స్, హెల్ప్లైన్స్ ఏర్పాటు చేశామని, 3.75 లక్షల మంది భారతీయులు క్షేమంగా వెనక్కి వచ్చారని మోదీ తెలిపారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ కొరత లేకుండా చర్యలు చేపట్టామన్నారు. పశ్చిమాసియా పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నామని చెప్పారు. ఇంధన భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, దేశంలో 60 శాతం ఎల్పీజీ ఉత్పత్తి చేస్తున్నామని, 41 దేశాల నుంచి ఇంధనం కొనుగోలు చేస్తున్నామని మోదీ స్పష్టం చేశారు. దేశంలో 53 లక్షల మెట్రిక్ టన్నుల పెట్రోల్ రిజర్వ్స్ ఉన్నాయని, హోర్ముజ్ నుంచి మరిన్ని నౌకలు భారత్కు వస్తున్నాయని మోదీ వెల్లడించారు.రైల్వేల విద్యుదీకరణతో 180 కోట్ల లీటర్ల డీజిల్ ఆదా అయిందని కూడా మోదీ లోక్ సభలో చెప్పారు. ప్రపంచానికి ఆర్థికమాంద్యం ముప్పు పొంచి ఉందన్న ప్రధాని, భారత్పై మాంద్యం ప్రభావం పడకుండా చూస్తున్నామని, ఎలాంటి సంక్షోభాన్నైనా ఎదుర్కొనేందుకు సిద్ధమని మోదీ అన్నారు. ఖరీఫ్లో రైతులకు డీజిల్ కొరత లేకుండా చూస్తున్నామని, పవర్ ప్లాంట్స్కు కావాల్సినంత బొగ్గు నిల్వలు ఉన్నాయని మోదీ పేర్కొన్నారు. గల్ఫ్ సంక్షోభంపై పార్లమెంట్ మొత్తం ఒకే గళం వినిపించాలని మోదీ ఈ సందర్భంగా కోరారు.

# ట్రంప్ యూటర్న్

(మొదటి పేజీ తరువాయి)

చర్చల మంత్రం జపిస్తున్నారు. మధ్యప్రాచ్యం లో యుద్ధానికి పూర్తి పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నామని- సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇందులో భాగంగా ఇరాన్ విద్యుత్ ప్లాంట్లు, ఇంధన మౌలిక సదుపాయాలపై చేయాలనుకున్న అన్ని రకాల దాడులను ఐదు రోజుల పాటు వాయిదావేస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. దీనికి సంబంధించి సోమవారం ట్రూత్ సోషల్ మీడియాలో ఒక పోస్టు పెట్టారు. అయితే ట్రంప్ ప్రకటనను ఇరాన్ తోసిపుచ్చింది. తమ దేశంపై దాడులకు ట్రంప్ భయపడ్డారని, అందుకే డ్రామా ఆడుతున్నారని, అదను చూసి మళ్లీ దాడులకు ప్లాన్ చేస్తున్నారని టెహ్రా న్ స్పష్టంచేసింది. ఇదిలా ఉంటే ట్రంప్ ప్రకటనతో ముడిచమురు ధరలు తగ్గి, బ్రెంట్ క్రూడాయిల్ ధర తగ్గింది. అమెరికా, ఇరాన్ మధ్య రెండు రోజులుగా సానుకూల, ఫలప్రదమైన చర్చలు జరిగాయని తెలియజేయడానికి సంతోషిస్తున్నానని ట్రంప్ పేర్కొన్నారు. ఇంకా ఐదురోజుల పాటు లోతైన, వివరణాత్మక, నిర్మాణాత్మక చర్చలను దృష్టిలో ఉంచుకుని.. ఇరాన్ విద్యుత్ ప్లాంట్లు, ఇంధన మౌలిక సదుపాయాలపై చేయాలనుకున్న అన్ని రకాల సైనిక దాడులను వాయిదా వేయవలసిందిగా తమ బలగాలను ఆదేశించినట్లు ఆయన చెప్పారు.

### ఇదంతా ట్రంప్ కుట్ర : ఇరాన్

ఇరాన్పై దాడులకు బ్రేక్ ఇచ్చామని, ఐదు రోజులు దాడులు చేయబోమని, పశ్చిమాసియా దేశాల్లో తాను శాంతికి కృషి చేస్తానన్న ట్రంప్ ప్రకటనను ఇరాన్ తోసిపుచ్చింది. అసలు ఎలాంటి చర్చలు జరగడం లేదని, ఇదంతా ఆయన ఆడుతున్న డ్రామా అని ఖండించింది. మళ్లీ అదును చూసి దాడులు చేయడానికి జరుగుతున్న కుట్ర అని ఇరాన్ ఓ ప్రకటనలో తెలిపింది. తమపై దాడులకు ట్రంప్ భయపడ్డారని, అమెరికా, ఇజ్రాయెల్లు చిత్తుగా ఓడిపోయాయని ఇరాన్ ఎద్దేవా చేసింది. అమెరికాతో ఎలాంటి చర్చలూ జరగడం లేదని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రకటించింది. సమయం చూసి మళ్లీ తమపై దాడులు చేసేందుకే ట్రంప్ ప్లాన్ చేశారని, ఆయన మాటలను నమ్మబోమని ఇస్లామిక్ రిపబ్లిక్ తేల్చిచెప్పింది. చర్చల విషయంలో ఎవరూ మధ్యవర్తిత్వం వహించడం లేదని, అమెరికాతో ఎలాంటి చర్చలూ జరగడం లేదని స్పష్టంచేసింది. హోర్ముజ్ జలసంధిపై మా వైఖరి మారలేదని, ఇరాన్పై దాడి చేస్తున్న దురాక్రమణదారులకు ఆ జలమార్గం మూసివేసే ఉంటుందని టెహ్రాన్ మీడియా తెలిపింది. ఇరాన్ పార్లమెంటు జాతీయ భద్రత, విదేశాంగ విధాన కమిటీ ప్రతినిధి ఇబ్రహీం రెజాయీ మాట్లాడుతూ.. 'మా పోరాటం కొనసాగుతోంది. సైతానుకు ఇది మరో ఓటమి. ట్రంప్, అమెరికా మరోసారి విఫలమయ్యాయి' అని పేర్కొన్నారు. తమతో యుద్ధంపై మరోసారి ట్రంప్ వెనక్కి తగ్గారని ఎగతాళి చేసింది.

### చర్చలు నిజమే: ట్రంప్

అమెరికాతో గానీ, మధ్యవర్తుల ద్వారా గానీ ప్రత్యక్ష సంప్రదింపులు జరగలేదని ఇరాన్ ప్రకటించడంతో.. చర్చలు నిజంగానే జరుగుతున్నాయని, ఆదివారం రాత్రి కూడా అవి జరిగాయని ట్రంప్ తెలిపారు. ఇరాన్ తగిన ఒప్పందం కుదుర్చుకోవాలని తీవ్రంగా కోరుకుంటోందని ట్రంప్ చెప్పారని, ఇంధన కేంద్రాలపై దాడులను ఐదు రోజుల పాటు నిలిపివేసినట్లు ఆయన ధృవీకరించారని ఫాక్స్ న్యూస్ వెల్లడించింది. అమెరికా అధికారులు స్టీవ్ వైకాఫ్, జారెడ్ కుష్నర్ ఇరాన్కు చెందిన గౌరవ ప్రదమైన నేతలతో ఇటీవల చర్చలు జరిపారని ట్రంప్ తెలిపారు. అమెరికా, ఇరాన్ మధ్య చర్చలు జరుగుతున్నాయన్న ట్రంప్ ప్రకటనతో అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు అమాంతం దిగొచ్చాయి. సోమవారం ఉదయం 110 డాలర్లకు పైగా పలికిన బ్రెంట్ క్రూడాయిల్ ధర, ట్రంప్ ప్రకటన తర్వాత 96 డాలర్లకు తగ్గింది. ట్రంప్ ప్రకటించిన నిమిషాల్లోనే క్రూడాయిల్ 10 శాతానికి పైగా దిగివచ్చింది.

# ప్రజలకు నష్టం చేయం

(మొదటి పేజీ తరువాయి)

తీసుకెళ్లడానికి సలహాలు ఇవ్వండి. మూసీ రివర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్రారంభించింది తామే అని సిరిసిల్ల ఎమ్మెల్యే చెప్పారు. మూసీ నది వెంట 50 మీటర్ల బఫర్ జోన్ కూడా మీరు నిర్ణయించిందే. మీరు ప్రారంభించి అర్థాంతరంగా వదిలేసిన పనినే మేం ముందుకు తీసుకెళుతున్నాం. ఈ విషయంలో మీరు ఏ సూచన చేసినా పరిగణనలోకి తీసుకుంటాం. ప్రజలకు ఉపయోగపడేవి అయితే 100% అమలు చేస్తాం. నాకు సూచనలు ఇవ్వడానికి ఏదైనా ఇబ్బంది ఉంటే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్బాబు, పొన్నం ప్రభాకర్లతో కేబినెట్ సబ్ కమిటీ వేస్తాం. ఆ కమిటీకి మీ సూచనలు చెప్పొచ్చు.

### ప్రాణాంతకంగా మూసీ నీళ్లు

నల్లగొండ జిల్లా ప్రజల కష్టాలను చూస్తే మూసీ ప్రక్షాళన ప్రాజెక్టును ఎవరూ అడ్డుకోరు. రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ నగరంలో కాలుష్యం, జంతువుల కళేబరాలు, మనుషుల శవాలతో ఆ నీళ్లు వారికి ప్రాణాంతకంగా మారాయి. ఆ ప్రాంతంలో పండిన పంటలు, బోర్లలో నీళ్లు కూడా పిల్లలపైన విపరీతమైన ప్రభావం చూపిస్తున్నాయి. ఆ సమస్యల నుంచి స్థానికులకు విముక్తి కల్పించేందుకు ప్రయత్నిస్తున్నాం. మూసీలో శుభ్రమైన నీరు ప్రవహించేలా గోదావరి జలాలు తెస్తున్నాం..'అని ముఖ్యమంత్రి చెప్పారు.

### మూసీ బఫర్ జోన్ 50 మీటర్లు

'గాందీసరోవర్ నిర్మించేందుకు 98 ఎకరాల రక్షణ శాఖ భూమిని కేంద్రం ఇస్తుంది. టూరిజం శాఖ దగ్గర ఇంకో 100 ఎకరాలు ఉన్నాయి. ఆ అపార్ట్మెంట్ల (మధుపార్క్ రిడ్జ్ అపార్ట్మెంట్ల అంశాన్ని ఉద్దేశించి) భూమి తీసుకోకపోయినా పరవాలేదు. కానీ ఆ అపార్ట్మెంట్లలో ఉండే మిత్రులు 2005--06లో 9 మీటర్ల బఫర్ జోన్ చూపించి అనుమతులు తీసుకున్నారు. అయితే 2016లో మూసీ బఫర్ జోన్ 50 మీటర్లు అయ్యింది. ఆ ప్రకారం మార్క్ చేస్తే సగం అపార్ట్మెంట్లు బఫర్ జోన్లో ఉంటాయి. భవిష్యత్తులో వాటిని అమ్ముకోవడానికి వీలుకాదు. అందువల్ల నష్టం జరుగుతుందని మాత్రమే చెబుతున్నాం. మీకు ఇష్టమైతే, ప్రభుత్వ అభివృద్ధి పనుల కోసం ఆ భూమిని ఇప్పుడు ఇస్తే నష్టపరిహారం ఇస్తాం. ప్రత్యామ్నాయం చూపడానికి కూడా అభ్యంతరం లేదు.

### హైదరాబాద్ అభివృద్ధికి రోడ్మ్యాప్

ఎంతో ఘన చరిత్ర ఉన్న హైదరాబాద్లో మానవ తప్పిదాలతో సమస్యలు వస్తున్నాయి. నగరంలో వాహనాల సంఖ్య పెరిగింది. అందుకు తగ్గట్టుగా పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. సికింద్రాబాద్, చర్లపల్లి రైల్వేస్టేషన్లు అభివృద్ధి చేశాం. తెలంగాణ రైజింగ్ 2047 ప్రణాళికతో ముందుకు వెళుతున్నాం. రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్ అని మూడు జోన్లుగా విభజించాం. క్యూర్ పరిధిని సేవా రంగంగా, ప్యూర్ను తయారీ కేంద్రంగా, రేర్ను వ్యవసాయ ప్రాధాన్యతగా అభివృద్ధి చేయబోతున్నాం. ఓఆర్ఆర్ లోపలి ప్రాంతం (క్యూర్)లోని కాలుష్య కారక పరిశ్రమలను బయటకు తరలిస్తేం నగరం నివాస యోగ్యంగా మారుతుంది. అందుకే హిల్ట్ పాలసీ తీసుకొచ్చాం. హైదరాబాద్ను ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేసే క్రమంలో ఒకే విధమైన పరిపాలన విధానం కోసం మూడు మున్సిపల్ కార్పొరేషన్లు, నాలుగు పోలీసు కమిషనరేట్లు ఏర్పాటు చేశాం. భవిష్యత్ అభివృద్ధి కోసం ఒక రోడ్మ్యాప్ను తయారు చేశాం..'అని సీఎం తెలిపారు.

### మెట్రో విస్తరణ..ఎలివేటెడ్ కారిడార్లు

'ప్రజల సౌకర్యం కోసం ఏపీ ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్రెడ్డి, కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి జైపాల్రెడ్డి ఉన్న సమయంలోనే హైదరాబాద్ నగరానికి మెట్రో రైలు సదుపాయం వచ్చింది. ఆనాడు దేశంలో రెండో స్థానంలో ఉన్న మన మెట్రో గత పదేళ్లలో నిర్లక్ష్యంతో తొమ్మిదో స్థానానికి పడిపోయింది. మెట్రో విస్తరణకు ఎల్అండ్టీ అనుకూలంగా లేకపోవడంతో మెట్రోను రూ.15 వేల కోట్లు ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం స్వాదీనం చేసుకుంటోంది. ఏప్రిల్ వరకు ఈ ప్రక్రియ ముగుస్తుంది. ఆ తర్వాత లాస్ట్మైల్ కనెక్టివిటీ వచ్చేలా మెట్రో రైలును నాగోల్ నుంచి ఎయిర్పోర్టుకు, గౌలిగూడ నుంచి చాంద్రాయణగుట్ట, రాయిదుర్గం నుంచి నియోపోలీస్ వరకు మొత్తం 76 కిలోమీటర్ల మార్గాన్ని రూ.24 వేల కోట్లతో నిర్మించేందుకు అన్ని ప్రణాళికలు పూర్తయ్యాయి. మెట్రో విస్తరణకు కేంద్రం కూడా సానుకూలంగా ఉంది.

### హిమాయత్సాగర్ నుంచి గౌరెల్లి వరకు ఎలివేటెడ్ కారిడార్

ఓఆర్ఆర్ నుంచి ట్రిపుల్కు రేడియల్ రోడ్లు వేస్తున్నాం. హిమాయత్సాగర్ నుంచి రామోజీ ఫిల్మ్సిటీ దగ్గర ఉన్న గౌరెల్లి వరకు ఎలివేటెడ్ కారిడార్ వేస్తున్నాం. గండిపేట నుంచి గౌరెల్లికి 40 కిలోమీటర్లు ప్రయాణం చేస్తే చేరుకుంటారు. నగరంలో ఉండే వాళ్లు నగరం బయటకు వెళ్లేందుకు వీలుగా నగరం మధ్యలోంచి మూసీ వెంట ఈ ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తాం. దీనికి గౌలిగూడ బ్రిడ్జి దగ్గర, చాదర్ఘాట్ దగ్గర, నాగోల్ దగ్గర, అంబర్పేట జంక్షన్ దగ్గర ట్రంపెట్లు వస్తాయి. ఇలా హైదరాబాద్ను అద్భుత రీతిలో అభివృద్ధి చేసే ప్రణాళికలతో ముందుకు వెళుతున్నాం..'అని రేవంత్ వివరించారు.

### బేగంపేట ఎయిర్పోర్ట్ రన్వే కింద రోడ్డు

'హైదరాబాద్లో ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించేందుకు.. రోడ్లను అండర్ పాస్, సర్ఫేస్, ఎలివేటెడ్ కారిడార్ అని మూడు రకాలుగా అభివృద్ధి చేస్తున్నాం. బేగంపేట్ ఎయిర్పోర్టు మధ్యలో రన్వే కింది నుంచి అండర్పాస్ రోడ్డు నిర్మాణానికి కేంద్రం నుంచి అనుమతి తెచ్చాం. పనులు జరుగుతున్నాయి. దేశంలో ఇలాంటి రోడ్డు ఎక్కడా లేదు. నల్లగొండ, విజయవాడ రోడ్డులో ఎలివేటెడ్ కారిడార్లను జూలై వరకు పూర్తిచేస్తాం. ఫుట్పాత్ ఆక్రమణలు తొలగించి ప్రజల ప్రాణాలు కాపాడాలనుకుంటున్నాం. ఫుట్పాత్ వ్యాపారులకు ఎక్కడైనా స్థలాన్ని కేటాయించి ప్రోత్సహిస్తాం. మల్టీలెవల్ పార్కింగ్ విధానాన్ని అందుబాటులోకి తెస్తున్నాం..'అని సీఎం తెలిపారు.

## బీజేపీ అసెంబ్లీ ముట్టడి ఉద్రిక్తం

హైదరాబాద్, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై నిలదీస్తూ, ఎన్నికల హామీల అమలును డిమాండ్ చేస్తూ సోమవారం బీజేపీ చేపట్టిన అసెంబ్లీ ముట్టడి తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. సోమవారం వందలాదిగా తరలివచ్చి న కార్యకర్తలు అసెంబ్లీ వైపు దూసుకెళ్లారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్రావు పోలీసుల కళ్లుగప్పి సామాన్యుడిలా ఆటోలో ప్రయాణించి నేరుగా అసెంబ్లీ ప్రధాన ద్వా రం వద్దకు చేరుకోవడం అందరినీ విస్మయానికి గురిచేసింది. కార్యకర్తలతో కలిసి అసెంబ్లీ గేటు వద్ద నిరసనకు దిగారు. అసెంబ్లీ ముట్ట డి నేపథ్యంలో నగరం నలుమూలల పోలీసులు భారీగా మోహరించారు. బీజేపీ నేతలను అర్ధరాత్రి నుంచే గృహనిర్బంధం చేశా రు. అయితే, పోలీసుల వ్యూహాన్ని చిత్తు చేస్తూ రాంచందర్రావు వ్యూహాత్మకంగా ఆటోలో అసెంబ్లీ వద్దకు చేరుకున్నారు. ఆయనను గుర్తించేలోపే పార్టీ కార్యకర్తలతో కలిసి ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో అసెంబ్లీ పరిసరాలను హోరెత్తించారు. నాంపల్లి నుంచి వందలాది మంది కార్యకర్తలు బారికేడ్లను దాటుకుంటూ ముందుకు రావడంతో పోలీసులు వారిని అడ్డుకుని ఈడ్చుకుంటూ వాహనాల్లోకి ఎక్కించారు. దాదాపు 150 మంది మహిళా కార్యకర్తలు, యువమోర్చా సభ్యులతో కలిపి మొత్తం 800 మందిని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు.

### వంచన తప్పా ఏముంది?

అరెస్ట్ అనంతరం పోలీస్స్టేషన్లో రాంచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ.. 'అధికారంలోకి వచ్చి 26 నెలలైనా ఆరు గ్యారంటీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్పా మిగతావన్నీ అటకెక్కాయి. రైతులకు రూ.45 వేల వరకు రైతు భరోసా బకాయిలు ఉన్నాయి. రూ.8 వేల కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్లో ఉండటంతో విద్యార్థుల భవిష్యత్తు అం ధకారంలో పడింది' అని చెప్పారు. అబద్ధపు ప్రచారంతో కాలం వెళ్లదీస్తున్న ఈ ప్ర భుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి అని ఆయ న హెచ్చరించారు. రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్, దివ్యాంగుల పెన్షన్ల విషయంలో ప్రభుత్వం మొండివైఖరిని వీడాలని డిమాం డ్ చేశారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్లో ఉన్న రాంచందర్రావును బీజేపీ ఎమ్మెల్యేలు వెంకటరమ ణారెడ్డి, పాయల్ శంకర్, ధనపాల్ సూర్యనారాయణ పరామర్శించారు. అప్రజాస్వామి కంగా అరెస్టులు చేయడం ద్వారా ఉద్యమా న్ని ఆపలేరని వారు స్పష్టం చేశారు. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూళ్ల వీరేందర్ గౌడ్ను అరెస్ట్ చేసి చిక్కడపల్లి పోలీస్ స్టేషన్కు తరలించారు. సాయంత్రం పంజాగుట్ట పోలీసులు రాంచందర్ రావును విడుదల చేసినప్పటికీ, ప్రభుత్వ తీరుపై పోరాటం ఆపే ది లేదని ఆయన ప్రకటించారు.

## ఐదు డీఏలు ఎప్పుడిస్తారు?

(మొదటి పేజీ తరువాయి)

కొత్త పీఆర్సీ ఎప్పటిలోగా ఇస్తారో స్పష్టంగా చెప్పాలన్నారు. గతంలో కేసీఆర్ ఐఆర్ ఇచ్చి ఆదుకున్నారని, మీరైనా ఐఆర్ పెంచి ఉద్యోగులకు రిలీఫ్ ఇస్తారా అని ప్రశ్నించారు. 30, 35 ఏళ్లపాటు ప్రభుత్వం కోసం పనిచేసిన రిటైర్డ్ ఉద్యోగుల వెతలు అంతా ఇంతా కాద ని, జీవిత చరమాంకంలో వైద్యం అందక, పిల్లల పెళ్లిళ్లు చేయలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అసలు రాష్ట్రంలో ఎంతమం ది రిటైర్ అయ్యారు? వాళ్లకు చెల్లించాల్సిన బెనిఫిట్స్ ఎంత? ఇప్పటి వరకు ప్రభుత్వం ఎంత చెల్లించింది? మిగతా బకాయిలు ఎప్పటిలో గా పూర్తిగా చెల్లిస్తారో చెప్పాలన్నారు. రిటైర్ అయిన తర్వాత ప్రశాంతంగా జీవితం గడపాల్సిన వారు.. బకాయిల కోసం సెక్రటేరియట్ చుట్టూ, మంత్రులు, ఎమ్మెల్యేల చుట్టూ తిరుగుతున్నారని, రోడ్ల మీద ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు డబ్బులు ఇవ్వడానికి మీ దగ్గర నిధులు లేవా? లేక మనసు లేదా? అని ప్రశ్నించారు. ఫ్యూచర్ సిటీకి లక్ష కోట్లు, మూసీకి లక్ష కోట్లు, అందాల పోటీలకు, ఫుట్ బాల్ షోల కు డబ్బులున్నాయని, సీఎం వంద కోట్లతో క్యాంప్ ఆఫీస్, భట్టి విక్రమార్క మూడో క్యాంప్ ఆఫీస్ కట్టుకునేందుకు డబ్బులు ఉంటాయి.. కానీ పీఆర్సీ, డీఏలకు డబ్బులు లేవంటారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఉద్యోగుల సమస్యల పట్ల ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్య ధోరణిని నిరసిస్తూ బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్చేశారు.

### త్వరలోనే ఇస్తాం:డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమానికి ప్రజాప్రభుత్వం కట్టుబడి ఉందని, వీలైనంత త్వరగా బకాయిల చెల్లింపు ప్రక్రియ పూర్తిచేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సోమవారం అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో వేతన సవరణ కమిషన్ ప్రస్తుత స్థితిపై బీఆర్ఎస్ సభ్యులు హరీశ్రావు, కేపీ వివేకానంద, కల్వకుంట్ల సంజయ్ అడిగిన ప్రశ్నలకు భట్టి విక్రమార్క సమాధానమిచ్చారు. బీఆర్ఎస్ హయాంలో ప్రతి నెల 15వ తేదీ తర్వాతే ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు చెల్లించేవారని, ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మొదటి తేదీనే వేతనాలు చెల్లిస్తున్నామని వెల్లడించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పెండింగ్లో పెట్టి వెళ్లిన మూడు డీఏలను తమ ప్రభుత్వం చెల్లించిందని గుర్తుచేశారు. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల భారం తప్పించుకునేందుకు గత ప్రభుత్వం పదవి విరమణ వయస్సును 58 నుంచి 61 ఏండ్లకు, నాలుగవ తరగతి ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 నుంచి 61 ఏండ్లకు పెంచిందని మండిపడ్డారు. ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంచడంతో 17 వేల మంది ఉద్యోగుల పదవీ విరమణ ప్రయోజనాల భారం ప్రజాప్రభుత్వంపై పడిందని గుర్తుచేశారు. ఉద్యోగుల మెడికల్ బిల్లులను మొత్తం క్లియర్ చేశామని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి గత ప్రభుత్వం రూ.40,150 కోట్ల బకాయిలు పెట్టారని, ఈ విషయంపై సభలో శ్వేతపత్రం విడుదల చేశామని, ఆ బకాయిల్లో ఉద్యోగుల పెండింగ్ బిల్లుల మొత్తం రూ.4,575 కోట్లు ఉన్నాయని స్పష్టంచేశారు. తమ ప్రభుత్వం వచ్చాక ఉద్యోగుల పెండింగ్ బిల్లులు క్లియర్ చేసేందుకు ప్రతినెల రూ.700 కోట్లు క్రమం తప్పకుండా చెల్లిస్తున్నామని, రాబోయే రోజుల్లో బకాయిలు త్వరితగతిన క్లియర్ చేసేందుకు ప్రతినెలా చెల్లించే రూ.700 కోట్లను రూ.1000 కోట్లకు పెంచాలని ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకునే ఆలోచన చేస్తున్నదని చెప్పారు. తమ సీఎం రేవంత్రెడ్డితోపాటు యావత్ క్యాబినెట్ సభ్యులకు మానవీయ కోణం ఉండటంతోనే ఉద్యోగులకు నగదు రహిత వైద్య చికిత్స కార్డులను అందుబాటులోకి తీసుకురాబోతున్నామని, బీఆర్ఎస్ హయాంలో హెల్త్ కార్డుల కోసం ఉద్యోగ సంఘాలు అడిగి అడిగి అలసిపోయాయని పేర్కొన్నారు. ప్రమాదవశాత్తు ప్రభుత్వ ఉద్యోగి చనిపోతే ఆ కుటుంబానికి రూ.1.20 కోట్ల ప్రమాద బీమాను అమలు చేయబోతున్నామని, తమ ప్రభుత్వం వచ్చాక ఇప్పటివరకు ఉద్యోగులకు దాదాపు రూ.6,146 కోట్లు క్లియర్ చేశామని స్పష్టంచేశారు. పీఆర్సీ నివేదిక రాగానే పరిశీలించి కొత్త పీఆర్సీ అమలుపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రస్తుతం నాలుగు డీఏలు పెండింగ్లో ఉన్నాయని, వాటిపై విధానపరమైన నిర్ణయం తీసుకుంటామన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఉద్యోగులపై ఆంక్షలు ఉండేవని, తమ ప్రభుత్వం ఉద్యోగ సంఘాలతో నిత్యం సంప్రదింపులు చేస్తూ వారి సమస్యలను పరిష్కరిస్తున్నామని, ఉద్యోగులు ప్రభుత్వంతో కలిసిమెలిసి పనిచేస్తున్నారని చెప్పారు. ఉద్యోగ సంఘాల నేతలు ఏ సమయంలోనైనా ముఖ్యమంత్రిని, ఉప ముఖ్యమంత్రిని, మంత్రులను కలిసేందుకు పూర్తి స్వేచ్ఛ కల్పించామన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఆర్థిక విధ్వంసం సృష్టించారని, వ్యవస్థలు పనిచేయకుండా, ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేకుండా చేశారని విమర్శించారు.

## నలభై ఏళ్ల బంధానికి తెగతెంపులు

కరీంనగర్, మార్చి23 : కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ కు ఇన్ని రోజులు పెద్దదిక్కుగా ఉన్న జీవన్ రెడ్డి నేడు పార్టీ కి రాజీనామా చేయనున్నారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కాంగ్రెస్ పార్టీలో చేరిన నాటినుండి ఆయన దిక్కార స్వరం వినిపిస్తూ వస్తున్నారు ఏ ఐ సి సి పెద్ద నుండి రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు అడ్లూరు లక్ష్మి కుమార్ వరకు చేసిన బుజ్జగింపు ప్రయత్నాలు ఫలించలేదు జీవన్ రెడ్డి నాడు ఎన్టీఆర్ పై తిరుగుబాటు చేసి సంచలన నాయకునిగా పేరు తెచ్చుకొని నేడు కాంగ్రెస్ పై తిరుగుబాటు చేస్తూ మరో సంచలనాన్ని సృష్టించి రాష్ట్ర రాజకీయాలను కుదిపేసే దిశగా ఆయన అడుగులు వేస్తున్నారు ఈనెల 25న పార్టీకి రాజీనామా చేసిన అనంతరం ఏప్రిల్ మొదటి వారంలో జగిత్యాల లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి కెసిఆర్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరడానికి ఏర్పాటు చేస్తున్నారు. జీవన్ రెడ్డి తాజా నిర్ణయంతో కాంగ్రెస్ పార్టీ కి నష్టమని రాజకీయ వర్గాలు బావి స్తున్నాయి జీవన్ రెడ్డి చేరిక అనంతరం బిఆర్ఎస్ ఉత్తర తెలంగాణలో ముఖ్యంగా కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో పార్టీ పూర్వవైభం కోసం పావులు కద పనుంది. జీవన్ రెడ్డి వెంట ఎవరు నడిచి వస్తారు అన్నది వేచి చూడాల్సిందే సంచలనాల కేంద్ర బిందువైన జీవన్ రెడ్డి జగిత్యాల తిరిగి సత్తా చార్ట్ తార లేక చతికిల పడుతారా చూడాలి. ఏది ఏమైనా జీవన్ నిర్ణయం ఒక సంచలనమే ఆరుసార్లు ఎమ్మెల్యే గా మూడు సార్లు మంత్రిగాసీనియర్ నాయకుడు టి. జీవన్ రెడ్డి 50 ఏళ్ల రాజకీయ ప్రస్థానం లో 40 ఏళ్ళు కాంగ్రెస్ తో ఉన్నారు. అనేక పదవులు అలంకరించారు. ఆయన 1983లో టీడీపీలో చేరి జగిత్యాల శాసనసభ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా తొలిసారి శాసనసభలో అడుగుపెట్టి ఎన్టీఆర్ మంత్రివర్గంలో ఎక్సైజ్ శాఖ మంత్రిగా, నాదెండ్ల భాస్కరరావు మంత్రివర్గంలో పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించాడు. ఎన్టీ రామారావు 1985లో ప్రభుత్వం రద్దు చేయడంతో తిరిగి జరిగిన ఎన్నికల్లో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరి 1985లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి టీడీపీ అభ్యర్థి గొడిశెల రాజేశం గౌడ్ చేతిలో ఓడిపోయాడు. జీవన్ రెడ్డి 1989లో రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికై, 1994లో ఓడిపోయి 1996 ఉప ఎన్నికలో గెలిచి 1999, 2004లో జరిగిన ఎన్నికల్లో గెలిచి హ్యాట్రిక్ విజయం సాధించాడు. ఆయన 2004 మే 14 నుండి 2009 మార్చి 2 వరకు వై.యస్. రాజశేఖరరెడ్డి మంత్రివర్గంలో రోడ్లు భవనాల శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించాడు. ఆయన 2006, 2009లో కరీంనగర్ లోక్సభ స్థానం నుండి పోటీ చేసి ఓడిపోయాడు.

జీవన్ రెడ్డి 2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014లో జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో జగిత్యాల శాసనసభ నియోజకవర్గం నుండి పోటీ చేసి గెలిచి ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి గెలిచిన ఏకైక ఎమ్మెల్యేగా ఉన్నాడు.
తెలంగాణ వ్యాపార వార్తలు

ఆయన 2018లో జరిగిన ముందస్తు అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయి 2019లో తెలంగాణ శాసనమండలికి జరిగిన ఎన్నికల్లో కరీంనగర్- ఆదిలాబాద్- నిజామాబాద్-మెదక్ పట్టభద్రుల నియోజకవర్గం నుండి పోటీ చేసి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యాడు. టీ జీవన్రెడ్డికి 56,698 ఓట్లు సాధించి భారీ మెజారిటీ స్వంతం చేసుకున్నారు. అయితే ఆయన 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 2024 లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఒడి పోయారు.



# కవయిత్రి సింగం పద్మకు ఉగాది పురస్కారం

( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మార్చి 23.

జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం సభ్యురాలు ప్రముఖ కవయిత్రి సింగం పద్మకు ప్రముఖ సినీ హాస్య నటులు బాబు మోహన్ చేతుల మీదుగా ఉగాది పురస్కారం అందజేశారు. హైదరాబాద్ పద్మశాలి టెక్స్ టైల్స్ మరియు లైఫ్ స్టైల్ ఎక్స్ పో ఆధ్వర్యంలో ఈ పురస్కారాన్ని కె బి ఆర్ క్షన్వెన్షన్ హైదరాబాద్ లో ఆదివారం రాత్రి అందజేశారు. ఈ అవార్డు సాహిత్య పరంగా నాకు మరింత బాధ్యత పెంచిందని సింగం పద్మ అన్నారు. ఈ అవార్డు పట్ల కళాశ్రీ అధినేత గుండేటి రాజు, అడ్మిన్స్ అయిత అనిత, మద్దెల సరోజన , లక్కరాజు శ్రీలక్ష్మీ, ములస్తం లావణ్య, మాడిశెట్టి శ్రీనివాస్, ఓదెల గంగాధర్, రుద్రాంగి కమల తదితరులు అభినందించారు.



# గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మార్చి 23.

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 12 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.



# ఇత వనం ద్వంసం చేసిన నిందితులను అరెస్ట్ చేయాలి

జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు డా. గొల్లపెల్లి చంద్రశేఖర్ గౌడ్.

( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మార్చి 23.

కథలాపూర్ మండల్ బొమ్మెన గ్రామం లో గౌడ కులస్తులకు వారి జీవన ఉపాధి అయిన ఈత వనం 300 ల చెట్లని ట్రాన్స్ఫార్మర్ పెద్దమనుషులు ధ్వంసం చేసిన కారణంగా జీవన ఉపాధి కోల్పోవడంతో తమకు తగిన న్యాయం జరగాలని బొమ్మెన గ్రామ గౌడ కులస్తులతో కలిసి జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు, జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ డా. చంద్రశేఖర్ గౌడ్ , జిల్లా గౌడ సంఘం మండల అధ్యక్షులు, అందరు కలిసి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి లో విన్నతి పత్రం ఇవ్వడం జరిగింది. చెట్లు నరికిన వారిని అదుపులోకి తీసుకోవాలి, కొత్త చెట్లను నాటి వాటికి అవసరమైన బోర్ , డ్రిప్ ఇరిగేషన్ మరియు ఆర్ డి ఓ సర్వే నిర్వహించి భూమి యొక్క సరిహద్దులను చూపించాలని కోరడం జరిగింది తదుపరి తహసీల్ చౌరస్తా వద్ద అంబేద్కర్ గారి విగ్రహానికి పూల మాల వేసి నిరసనలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమానికి కుల సంఘాల జె ఏ సి అధ్యక్షుడు మానాల కిషన్ గారు మద్దతు తెలిపారు, ఈ కార్యక్రమంలో గుగ్గిళ్ళ రవి గౌడ్,మేడిపల్లి రాజా గౌడ్,భూమా గౌడ్,లింగన్న గౌడ్,ఉత్కం శంకర్ గౌడ్ ,సత్యనారాయణ గౌడ్,ప్రకాశ్ గౌడ్,పోరుమల్ల రాజు గౌడ్,కొండ కిషన్ గౌడ్,యాగండ్ల రమేష్ గౌడ్ , పరశురామ్ గౌడ్,శర్మనందం గౌడ్, కుంట శ్రీనివాస్ గౌడ్ ,మరియు ఇతర గౌడ కులస్తులు పెద్దలు పాల్గొన్నారు.



# బిజెపి నాయకులను ముందస్తు అరెస్టు చేసిన వన్ టౌన్ పోలీసులు

(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మార్చి 23

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్ కాంగ్రెస్ అవినీతి అరాచకాలను నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్ళనీయకుండా బెల్లంపల్లి పట్టణంలోని టూ టౌన్ పరిధిలోని పోలీస్ స్టేషన్లో పట్టణ అధ్యక్షులు ధార కళ్యాణి మాజీ పట్టణ ప్రధాన కార్యదర్శి కనకం విజయ్ ఎర్రోజు శ్రీనివాస్ జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి గోమాస కమల సోషల్ మీడియా కన్వీనర్ తోటపల్లి ఓం సాయి ధార రాజేష్ గోమాస రాజేష్ జస్వంత్ బిజెపి నాయకులను ముందస్తు అరెస్ట్ చేయడం జరిగింది.

# 90 లక్షల నిధులతో మహిళా సంఘాల భవన నిర్మాణానికి శంకుస్థాపనలు

జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్

( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మార్చి 23.




జగిత్యాల అర్బన్ మండలం అంబారిపేట, మోతే గ్రామాల్లో ఒక్కో మహిళ సంఘం10 లక్షల చొప్పున మరియు రూరల్ మండలం తిమ్మాపూర్ లో 20 లక్షలతో రెండు, పోరండ్ల గ్రామంలో 20 లక్షలతో రెండు, సోమనపల్లి గ్రామంలో 10 లక్షలతో ఒకటి,తాటిపల్లి గ్రామంలో 20 లక్షలతో రెండు మహిళా సంఘాల నూతన భవనాల నిర్మాణానికి శంకుస్థాపనలు చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ . ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణానికి రైల్వే స్టేషన్ కు అతి దగ్గరగా ఉన్న అంబర్పేట గ్రామ అటవీ ప్రాంతంలో అర్బన్ పార్క్ ఏర్పాటు చేయడం జరిగిందని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుంది అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరు మార్చి కఠిన నిబంధనలు పెట్టడం వల్ల ఉపాధి హామీ కూలీలకు గ్రామాల అభివృద్ధికి ఆటంకంగా మారిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అండగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. జగిత్యాల దగ్గరలో ఏటీసీ కేంద్రం ఏర్పాటు చేయడం ద్వారా వృత్తి విద్య కోర్సులో నైపుణ్యం సాధించడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. పేదల సొంతింటి కల సాకారం కోసం ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని జగిత్యాల నియోజకవర్గానికి 3500 మంజూరు అయ్యాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి రైతు పక్షపాతి ప్రభుత్వం అని అన్నారు. ప్రజా పాలన ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సమ న్యాయం జరుగుతుందని అన్నారు ముఖ్యమంత్రి తో కలిసి పనిచేసి జగిత్యాల నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం అని అభివృద్ధి నిరంతర ప్రక్రియ అన్నారు. మహిళలకు మహిళా సంఘాల భవనాలతో పాటు 30 లక్షలతో గోదాం నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తాం,అవసరమైనపుడు శుభ కార్యక్రమాలు నిర్వహించే విధంగా ఆరు కిటికీలతో ప్లాన్ రూపొందించడం జరిగింది. జగిత్యాల మండలానికి 35 మహిళా సంఘ భవనాలు మంజూరు ఆనందదాయకం. తెలంగాణ రాష్ట్రం జిఎస్టి రూపంలో కేంద్రానికి చెల్లించే పన్నుల్లో 41 శాతం రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన వాటా మాత్రమే కేంద్రం నుండి మంజూరు చేస్తుంది. తాటిపల్లి గ్రామంలో మహిళా సంఘాల అభ్యున్నతికి సోలార్ యూనిట్ మంజూరు చేయడం జరిగింది తద్వారా మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది. గత ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే నూతన సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రం లో అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి,ఎం పి ఓ వాసవి,సర్పంచులు గంగాధర్,మహేష్,నక్క హరీష్,చెవుల గంగన్న,బొలిశెట్టి గంగారెడ్డి, ఏ ఈ లు రాజమల్లయ్య, విజయ్,ఆర్ ఐ లు నరేందర్, భూమయ్య, నాయకులు దామోదర్ రావు,ఎల్లారెడ్డి,నక్కల రవీందర్ రెడ్డి, బాల ముకుందం, రౌతు గంగాధర్,సందీప్ రావు,ములసపు మహేష్,ఉప సర్పంచులు,వార్డు సభ్యులు,మహిళ సంఘాల సభ్యులు,అధికారులు, ఇూవీ,తదితరులు పాల్గొన్నారు.



# పకడ్బందీగా పదవ తరగతి పరీక్షల నిర్వహణ

( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మార్చి 23.

పదవ తరగతి వార్షిక పరీక్షల సందర్భంగా సోమవారం జగిత్యాల పట్టణ కేంద్రం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఓల్డ్ ) పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో నిర్వహణ విధానం, ప్రశ్నపత్రాల భద్రత, హాల్ టికెట్ల పరిశీలన ప్రక్రియలను ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. పరీక్షా గదుల్లో వెలుతురు, తాగునీరు, శౌచాలయాల నిర్వహణ సక్రమంగా ఉన్నాయా అనే విషయాలను పరిశీలించారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మొబైల్ ఫోన్లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రంలోకి అనుమతించరాదని స్పష్టం చేశారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ సక్రమంగా కొనసాగాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. పరీక్షల సమయంలో పారదర్శకత, క్రమశిక్షణ పాటించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. పరీక్షలు నిబద్ధతతో, భాద్యతగా నిర్వహించాలని సూచించారు. ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. విద్యుత్ సరఫరా అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. పరీక్షలు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ పరిశీలనలో డి ఇ ఓ కె. రాము , జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.




# “భగత్ సింగ్ ఆశయ సాధనలో యువత ముందుండాలి

( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మార్చి 23.

స్వర్గీయ భగత్ సింగ్ కు వర్ధంతి నివాళులర్పించిన కౌన్సిలర్ అరవ లక్ష్మీ ఏసీఎస్ రాజు”

స్థానిక తాహసిల్ చౌరస్తాకు సమీపంలో మోచి బజార్లో గల భగత్ సింగ్ విగ్రహానికి సోమవారం భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసిఎస్ రాజు ఆధ్వర్యంలో ప్రయాగ నుంచి తెచ్చిన గంగాజలంతో శుద్ధిచేసి పూలమాలలు వేసి పుష్పాభిషేకంతో ఘనంగా నివాళులర్పించిన నాయకులు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి కాశీనాథం,చిట్ల గంగాధర్ లు మాట్లాడుతూ భగత్ సింగ్ భారత స్వాతంత్ర ఉద్యమంలో గొప్ప విప్లవకారుడని, “విప్లవం వర్ధిల్లాలని”నినాదం ఇచ్చాడని, కేవలం 23 సంవత్సరాల వయసులోనే భారత దేశ స్వేచ్ఛ స్వాతంత్రం కోసం ఉరితాడును ముద్దాడిన త్యాగశీలని, దేశభక్తుల కుటుంబంలో జన్మించిన భగత్ సింగ్ చిన్నతనం నుండి దేశభక్తి ఆంగ్లేయులు ఎదిరించాలని ఆలోచన కలిగి ఉండేవాడని అన్నారు. విప్లవకారుల చర్యలను అనచడానికి బ్రిటిష్ ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టానికి వ్యతిరేకంగా కేంద్ర శాసనసభలో బాంబులు విసిరి కరపత్రాలు వెదజల్లి తన నిరసన తెలియజేశాడని, భగత్ సింగ్ తో పాటు రాజ్ గురు సుఖదేవ్ లకు ప్రభుత్వము ఉరిశిక్ష విధించిన ఉరికొయ్యలను ముద్దాడి “ఇంక్విలాబ్ జిందాబాద్”అంటూ భరతమాత ఒడిలో తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన యోధులను కొనియాడారు. వీరి బలిదానం నాటి అనేక మంది యువకులకు స్వాతంత్ర స్ఫూర్తిని కలిగించిందని, నేటి యువత కూడా వీరిని ఆదర్శంగా తీసుకుని వారి ఆశయాలను కొనసాగించాలని మాతృ దేశ రక్షణకు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 22వ వార్డు కౌన్సిలర్ అరవ లక్ష్మి కార్యదర్శి సింగం గంగాధర్ వేముల దేవరాజం నరేందుల శ్రీనివాస్ మామిడాల రాములు నల్ల రవి కండ్లపల్లి రాజేశ్వరరావు సింహరాజు సూర్యనారాయణ గాధసు భూమన్న కాసారపు లక్ష్మీనారాయణ బొందుకూరి శ్రీనివాస్ కొత్తకొండ బాలన్న తునికి అంజన్న నేషనల్ టైలర్ రవి సిరిపురం గంగారం ఆర్ఎస్ఎస్ వీరన్న తదితరులు పాల్గొన్నారు

# భగత్ సింగ్ ఆశయబాట లో పయనిద్దాం

- ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి,ఎఐఎఫ్డిఎస్ రాష్ట్ర సహాయకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,ఎం,సి,పి,ఐ, యు,పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ పిలుపు

(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మార్చ్ 23



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని రామ టాకీస్ సెంటర్ లో ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి ఎంసిపిఐ(యు) పార్టీ జిల్లా కార్యదర్శి ఎఐఎఫ్డిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,పార్టీ,ఎఐఎఫ్డిఎస్,ఎఐఎఫ్డివై జిల్లా నాయకులు పూలమాలలు వేసి ఘనంగా 95వ వర్ధంతిని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ భరతమాత దాస్య శృంఖలాలను బద్దలు కొట్టడానికి,బ్రిటిష్ వాళ్ళను ఈ దేశం నుండి తరిమి కొట్టడానికి,నూనూగు మీసాల చిన్న వయసులోనే రాజ్ గురు, సుఖ్ దేవ్ లతో కలిసి బ్రిటిష్ పార్లమెంటు పైన బాంబుల వర్షం కురిపించి చిరునవ్వులు చిందిస్తూ ఉరికొయ్యలను ముద్దాడుతూ ఇంక్విలాబ్ నినాదాన్ని దేశ యువతకు ప్రజలకు అందించి యువతను విప్లవ బాటలో పయనించాలని, బానిసత్వాన్ని ఎదిరించాలని,బ్రిటిష్ వాళ్ళను ఈ దేశం నుండి పారద్రోలే వరకు విశ్రమించొద్దని,నినదించిన, ప్రబోధించిన వీర కిశోరం విప్లవ సింహం,యువతరానికి స్ఫూర్తి ప్రదాత భగత్ సింగ్ అని,ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయిన ఆయన మరణం ఈ దేశంలో విప్లవానికి శంఖారావాన్ని పూరించిందని, యువతరాన్ని మేల్కొలిపిందని, చైతన్యాన్ని రగిలించిందని,అన్ని వర్గాల ప్రజలను కదిలించిందని, ఎంతోమంది వీరులను, విప్లవకారులను ఆనాటి స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వాములను చేసిందని,ఆనాటి అమరుల త్యాగ ఫలితమే ఈనాటి స్వాతంత్ర్యమని,కాని ఆ అమరుల కలలు ఈనాటి వరకు నెరవేరలేదని,అధికార మార్పు మాత్రమే జరిగిందని, తెల్లదొరలు పోయి నల్లదొరలు వచ్చారని, ప్రజల బ్రతుకుల్లో అనువంతైన మార్పు రాలేదని, పేదరికం,దోపిడి పోలేదని, విద్య,వైద్యం,ఉద్యోగం,దున్నేవానికి భూమి, గిట్టుబాటు ధరలు,ఆడపిల్లల జీవితాలకు భద్రత ఇంకెన్నో మరెన్నో సమస్యలు తీరే దారి కనుచూపుమేరలో కానరావడంలేదని,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవినీతి, అవకాశవాద, ప్రజావ్యతిరేక పాలన వల్ల ఈ దేశంలోని బడుగు,బలహీన వర్గాలు రెక్కాడితేనే డొక్కాడే కష్టజీవులు,రైతులు, వ్యవసాయ కూలీలు,అన్ని వర్గాల ప్రజలు ప్రతిరోజు పడరాని పాట్లు,పడుతున్నారని,బ్రతుకు బండి లాగలేకపోతున్నా రని, అందుకే అమరజీవి భగత్ సింగ్ అందించిన స్ఫూర్తితో యువత నడుము కట్టాలని, పిడికిలెత్తాలని, ఈ దోపిడి పాలనకు చరమగీతం పాడాలని జనతా ప్రజాస్వామిక విప్లవాన్ని సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం సి పి ఐ యు,పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎఐఎఫ్డివై రాష్ట్ర ఉపాధ్యక్షులు పసులేటి వెంకటేష్, ఎంసిపిఐ(యు) పార్టీ పట్టణకార్యదర్శి ఆరెపల్లి రమేష్,సతీష్,పోషన్న,షేక్ మహ్మద్,రాజేష్ పాల్గొన్నారు.

# భగత్ సింగ్ కి భారత రత్న ప్రకటించాలి

- కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చి, జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించాలి.
- భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల పోరాట స్ఫూర్తితో నేటి విద్యార్థి, యువత తమ హక్కుల కోసం ఉద్యమించాలి.
- ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్.

**ఉప్పల్, మార్చ్ 23 (ప్రజాతీర్పు)**




సోమవారం నాడు ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 95వ వర్ధంతి సందర్భంగా ఉప్పల్ డిపో కార్యాలయం వద్ద వారి చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అన్వర్ మాట్లాడుతూ,భగత్ సింగ్ పంజాబ్ ప్రాంతంలోని ఖత్కర్ కలాన్ అనే గ్రామంలో 1907 సెప్టెంబర్ 28 న కిషన్ సింగ్, విద్యావతి దంపతులకు జన్మించాడు. 3 సంవత్సరాల వయసులో తుపాకీ మొక్కలు నాటిన విప్లవ బాలుడు, 20 సంవత్సరాల కాలంలోనే బ్రిటిష్ వారిని గడ గడ లాడించి, 23 సంవత్సరాల వయసులోనే భారత మాత దాస్య శృంఖలాల నుండి విడిపించడం కోసం ప్రాణ త్యాగం చేసి, ప్రతి భారతీయుడిలో విప్లవాగ్నిని రగిలించిన యోధుడు. భగత్ సింగ్ అంటేనే ఒక మండే అగ్నిగోళం, జ్వలించే నిప్పుకణిక దేశ స్వాతంత్ర్యం కోసం తన స్నేహితులు రాజ్ గురు, సుఖ్ దేవ్ లతో కలిసి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఉద్యమాలు కొనసాగించి,దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి ఉరికొయ్యను ముద్దాడారు. మార్చి 23, 1931 రాత్రి 7:30 గంటలకు అసువులు బాశారు. నిరంకుశ బ్రిటిష్ ప్రభుత్వం వారి ముగ్గురిని నిల్చోబెట్టి ఉరి తీసింది. ఉరికొయ్య ముందు ఆ ముగ్గురు నిల్చుని ఏ మాత్రం భయపడలేదు. ఆ ధైర్యమే ప్రవాహంలా మారి నేటి తరాలకు చేరింది.వారి స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై విద్యార్థి, యువత పోరాడాలని, నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగించాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు హరీష్, అరవింద్,శ్రీహరి, సాయి ఈశ్వర్, అభిషేక్,సిద్ధు, వంశీ,మహేష్, గణేష్, ఆకాష్, తదితరులు పాల్గొన్నారు



# విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిరాల స్టాఫ్ రిపోర్టర్) మార్చి 23**

10వ తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పరీక్షా కేంద్రాలలో అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల శ్రీ చైతన్య ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరీక్ష తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి వార్షిక పరీక్షల నిమిత్తం జిల్లాలో 48 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థుల సౌకర్యార్థం త్రాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, వెలుతురు, ఫ్యాన్లు, మూత్రశాలలు, అత్యవసర నిమిత్తం అవసరమైన మందులు, వైద్య సిబ్బంది నియమించడం జరిగిందని, పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# షహీద్ భగత్ సింగ్ పోరాట వారసత్వాన్ని కొనసాగించాలి!

### మంచిర్యాల లో భగత్ సింగ్ సంస్మరణ సభ

**(దండే భూమన్న ప్రజా తీర్పు తీర్పు మంచిర్యాల ప్రతినిధి) మార్చి 23**

భరతమాత దాస్య విముక్తి కోసం పోరాడి ఉరికంబాన్ని ముద్దాడిన షహీద్ భగత్ సింగ్ స్ఫూర్తితో దేశ ప్రజలు సమస్యల సాధన కోసం ఉద్యమించాలని వివిధ సంఘాల నేతలు పిలుపునిచ్చారు. షహీద్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవుల 95 వ అమరత్వ దినం సందర్భంగా సోమవారం రోజున మంచిర్యాలలో ఏర్పాటుచేసిన సంస్మరణ సభలో వారు పాల్గొని ప్రసంగించారు. కుల మత సంకుచిత ధోరణులను అధిగమించిన నాటి వీరులు స్వాతంత్ర్య పోరాటంలో ఐక్యంగా పాల్గొన్నారని వారు తెలిపారు. నేటి కాలంలో ప్రజలు మత సామరస్యతను, జాతి సమైక్యతను కాపాడాలని పిలుపునిచ్చారు. "సామ్రాజ్యవాద్ ముర్దాబాద్" అంటూ నేటికీ వందేళ్ల క్రితమే షహీద్ భగత్ సింగ్ నినదించాడని వారు తెలిపారు. ఆయా స్వతంత్ర దేశాలలోకి చొరబడి దేశాధినేతలను రాక్షసంగా హతమార్చే జులుంను ప్రదర్శిస్తున్న అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడే వారికి భగత్ సింగ్ స్ఫూర్తిగా నిలిచాడని వారు పేర్కొన్నారు. దేశంలోని సామాన్య ప్రజలకు ఆకలి, పీడనల నుండి విముక్తి లభించడమే నిజమైన స్వాతంత్ర్యమని షహీద్ భగత్ సింగ్ పేర్కొన్నాడని వారు తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న అసలు సమస్యలపై పోరాడే వారికి తరగని స్ఫూర్తి ప్రదాతగా షహీద్ భగత్ సింగ్ నిలిచి ఉంటాడని తెలిపారు. భగత్ సింగ్ పుట్టిన గడ్డపై ఆయన ఆశయాలకు మరణం లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షహీద్ భగత్ సింగ్ స్మారక సమితి కన్వీనర్ అలుగూరి కైలాసం, సామాజిక న్యాయవేదిక కన్వీనర్ రంగు రాజేశం, బీసీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల మల్లయ్య, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నాయకులు సంకె రవి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రంజిత్ కుమార్, బీమా ఉద్యోగుల సంఘం నాయకులు మోతే రామదాసు, ఏ తిరుపతిరెడ్డి, క్యాతం రవి, నేదునూరు కిరణ్, తూముల మల్లేష్, అన్నం రమేష్ కట్టా ప్రకాష్, కుక్కుడపు బాపు, గుమాస ప్రకాష్, వేముల అశోక్, తోట గౌరయ్య, ప్రేమ్ కుమార్, రవూఫ్ మిడివెల్లి రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## రైతులకు పూర్తి రుణ మాఫీ యోచన లేదు

రైతులకు పూర్తిగా రుణ మాఫీ చేయాలన్న ప్రతిపాదనేదీ తమ ప్రభుత్వ పరిగణనలో లేదని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం పార్లమెంట్‌లో తెలిపారు. అయితే రైతుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి కేంద్రం అనేక చర్యలు తీసుకున్నదని తెలిపారు. కిసాన్ క్రెడిట్ కార్డులు, రాయితీ వడ్డీతో రూ.3 లక్షల వరకు పంట రుణం, పీఎం కిసాన్ నిధి ద్వారా ఆర్థిక సాయం చేస్తున్నామని ఆమె ప్రస్తావించారు. ఆర్బీఐ మార్గదర్శకాల ప్రకారం రైతులకు తగిన రుణాలు అందేలా మార్కెట్లో, బ్యాంకుల్లో నిధులను ఉంచుతున్నామని.. ఈ విషయం గురించి రైతులకు అవగాహన కల్పిస్తున్నామని ఆమె చెప్పారు.



# శ్రీరామనవమి వేడుకల విధులలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదు

### శ్రీరామనవమి ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**(భూక్య సందీప్, ప్రజాతీర్పుభద్రాద్రి కొత్తగూడెం) మార్చి 23**

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం మరియు పట్టాభిషేకం మహోత్సవమునకు వివిధ సెక్టార్లలో విధులు నిర్వహించే అధికారులు 26వ తేదీ ఉదయం 09 గంటలకు సబ్ కలెక్టర్ కార్యాలయంలో రిపోర్టు చేసి తమ విధులకు నియమించిన సిబ్బందిని వారికి అప్పగించిన పనులను సక్రమంగా నిర్వహించేలా చూసుకోవాలని, నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. సోమవారం భద్రాచలం లోని శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం మరియు పట్టాభిషేకం మహోత్సవము జరుగు మిథిలా స్టేడియంలో వివిధ సెక్టార్ల విధులు కేటాయించబడిన లైజన్ ఆఫీసర్లు, సెక్టోరియల్ ఆఫీసర్లు వివిధ శాఖల అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెక్టార్లలో డ్యూటీలు కేటాయించబడిన అధికారులు 26వ తేదీ ఉదయం 9 గంటల వరకు సబ్ కలెక్టర్ కార్యాలయంలో రిపోర్టు చేసి మీకు కేటాయించబడిన సెక్టార్లను పరిశీలించుకొని మీయొక్క సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ముఖ్యంగా భక్తులు మరియు వీఐపీలు, వీవీఐపీలకు బసచేసే గెస్ట్ హౌస్ లకు నియమించబడ్డ సెక్టరల్ ఆఫీసర్లు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఎవరికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని సక్రమంగా ఉన్నది లేనిది ముందుగానే చూసుకొవాలని, కళ్యాణం మరియు పట్టాభిషేకం తిలకించడానికి వచ్చే ప్రముఖులతో పాటు భక్తులు కూర్చునే విధంగా చూడాలని, వృద్ధులు, చిన్నపిల్లలు, మహిళలు, సీనియర్ సిటిజన్లను, అనారోగ్యంతో ఉన్న వారి పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. సంబంధిత అధికారులు పోలీస్ సహకారం తప్పనిసరిగా తీసుకోవాలని, ఎవరైనా భక్తులు అస్వస్థతకు గురి అయితే వెంటనే దగ్గరలో ఉన్న వైద్య శిబిరానికి తరలించి వైద్య చికిత్సలు చేయించాలని అన్నారు. వీఐపీలు వివిఐపీల వెంట వచ్చే సిబ్బంది ఎవరైనా ఏమైనా గొడవలకు దిగితే పోలీస్ సహకారం తీసుకొని గొడవలు కాకుండా చూడాలని, దేవుని దగ్గర అందరం సమానమే అని వారికి నచ్చ చెప్పాలని అన్నారు. ఏమైనా సమస్య ఉంటే వెంటనే వాకిటాకిల ద్వారా కంట్రోల్ రూమ్ కు తెలియజేయాలని అన్నారు. ముఖ్యంగా 27వ తేదీ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు,28 వ తారీకు పట్టాభిషేకం కార్యక్రమంకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ స్వామివారికి ముత్యాల తలంబ్రాలు పట్టు వస్త్రాలు అందజేయడానికి వస్తున్నందున, కార్యక్రమం ఎటువంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా జరిగేలా అధికారులు కృషి చేయాలని, లైజన్ ఆఫీసర్ల పర్యవేక్షణ చాలా పగడ్బందీగా ఉండాలని, సెక్టరల్ అధికారులు మీ సిబ్బందిని అప్రమత్తం చేసి భక్తులకు సహాయ సహకారాలు అందించే విధంగా చూడాలని తెలుపుతూ, శ్రీరామనవమి వేడుకలలో పాల్గొన్న సిబ్బందికి సబ్ కలెక్టర్ కార్యాలయంలో భోజన వసతి సౌకర్యాలు కల్పించామని అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్, ఐటీడీఏ పీవో బి రాహుల్, ఎస్పీ రోహిత్ రాజ్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట, శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, డి ఆర్ డి ఓ విద్యాచందన, వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కోర్టు వాయిదాలకు గైర్హాజరు... ట్రాన్స్ఫార్మర్ దొంగతనం కేసు నిందితుడు అరెస్ట్

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిరాల స్టాప్ రిపోర్టర్) మార్చ్ 23**

మంచిర్యాల జిల్లా కోర్టులో కొనసాగుతున్న ట్రాన్స్ఫార్మర్ దొంగతనం కేసులో నిందితుడిగా ఉన్న గోగు బాలకృష్ణ నివాసం: తంగళ్లపల్లి, కిష్టంపేట కోర్టు వాయిదాలకు హాజరు కాకుండా తప్పించుకుని తిరుగుతున్నాడు. ఈ నేపథ్యంలో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టి నిందితుడిని పట్టుకున్నారు. అనంతరం ఈ రోజు మంచిర్యాల జిల్లా న్యాయమూర్తి గారి ముందు హాజరుపరిచారు. కోర్టు ఆదేశాల మేరకు నిందితుడిని లక్సెట్టిపేట్ జైలుకు తరలించినట్లు తాండూరు ఎస్ఐ ప్రసాద్ తెలిపారు. ప్రజలు చట్టాలను గౌరవించి, కోర్టు వాయిదాలకు తప్పకుండా హాజరు కావాలని ఈ సందర్భంగా సూచించారు.



# బెల్లంపల్లి బస్తి రామాలయంలో విగ్రహ ప్రతిస్టాపన ప్రత్యేక పూజలు, హోమం

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిరాల స్టాప్ రిపోర్టర్) మార్చి 23**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని బెల్లంపల్లి బస్తిలో గల రామాలయంలో సోమవారం విగ్రహ ప్రతిష్ట మహోత్సవ ప్రత్యేక పూజ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ పూజా కార్యక్రమంలో లక్ష్మణ హమాన్ సమేత సీతారామచంద్ర స్వామి విగ్రహ దాత జంగం రాధా నిత్య కళ్యాణం, నవగ్రహ విగ్రహ దాత సల్లం సురేఖ రాజశేఖర్, ధ్వజస్తంభ దాత కుదిరే స్వరూప శ్రీనివాస్ సింధూర,అనూష, కార్తీక్, గది దాత ఆకుల విజయలక్ష్మి జనార్దన్ రావు తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంసమీపంలో ప్రత్యేక హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ దాత జంగం నిత్య కళ్యాణం మాట్లాడుతూ బెల్లంపల్లి బస్తి ప్రజల భక్తుల సహాయ సహకారాలతో రామాలయంలో శ్రీరామ లక్ష్మీ,గోదా సమేత, వెంకటేశ్వర స్వామి నూతన దేవాలయ, విగ్రహ యంత్ర శిఖర ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు హనుమాన్ చాలీసా లలిత సహస్రనామ పారాయణం ధ్వజ కుంభారాధన భవనం ప్రతిష్ట దేవత మహోత్సవాలు నిర్వహించబడతాయని తెలిపారు. 25వ తేదీ ఉదయం 6 గంటలకు వేద స్వస్తి నిత్య సేవా కాలం యాగాలతో ఆరాధన కార్యక్రమాలు జరుగుతాయని ఆయన,తెలిపారు.పట్టణంలోని ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యల హాజరై విగ్రహ ప్రతిష్టాపన ప్రత్యేక పూజ కార్యక్రమాలను,విజయవంతం చేయాలని ఆయన కోరారు ఈనెల 24, 25 తేదీ ల్లో రెండు రోజులపాటు జరిగే విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం,జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కలర్స్ దాత పి సత్తమ్మ, మోహన్, లతా, శీను, వెంకటేశ్వర స్వామి,మూల విరాట్ విగ్రహ దాత పోతురాజు అంబికా, రాధాకృష్ణ,సుదర్శన, పేరుమాల్ల,విగ్రహ దాత ఆసం లత, ఏడుకొండలు, గోదాదేవి, విగ్రహ దాత ముఖ్య సుశీల, రామచందర్,ధ్వజస్తంభ దాత కుదిరే స్వరూప శ్రీనివాస్, సింధూర,అనూష,కార్తీక్,మార్త రాజేశం,విజయ, శ్రీధర్, సతీష్, నందీశ్వర, విగ్రదాత ముక్త సంజన,విశాల్,గణపతి, విగ్రహ దాత కొమ్మ మమత, రాజేష్, సుబ్రహ్మణ్యస్వామి, విగ్రహ దాత పెనుమల్ల సుజాత, సత్యనారాయణ గౌడ్, ఆంజనేయ స్వామి, విగ్రహ దాత గాజుల వసుధ శంకర్,వెంకటేశ్వర స్వామి, విగ్రహ దాత అంకాల బాలయ్య లు, ప్రత్యేక విగ్రహ ప్రతిష్ట ప్రత్యేక పూజా కార్యక్రమాల్లోబస్తి ప్రజలు భక్తులు పాల్గొన్నారు. రామాలయంలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్టాపన ప్రత్యేక పూజ కార్యక్రమం లో పాల్గొన్న విగ్రహాల దాతలు భక్తులు

# ఎస్ యూ ఈ యూ - సి ఐ టీ యూ మందమర్రి బ్రాంచ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**(దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి) మార్చి 23**



షాహిద్ భగత్ సింగ్ తో పాటు రాజ్ గురు, సుఖదేవ్ ల 95వ వర్ధంతి సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు మందమర్రిబ్రాంచ్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల్ వారి బృందం ద్వారా మందమరిలోని మదర్ తెరిసా హైస్కూల్లో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు జనరల్ సెక్రెటరీ తుమ్మల.రాజారెడ్డి మరియు డీజీఎం పర్సనల్ అశోక్ మరియు సలహదారు ఎస్.నాగరాజు గోపాల్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ అల్లి రాజేందర్ మరియు అధ్యక్షులు ఎస్.వెంకట స్వామి గారు, బ్రాంచ్ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగినది. అదే కాకుండా అన్ని గనుల నుంచి సిఐటియు నాయకులు మరియు యువకులు కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా మందమరి డివిజన్ బ్రాంచ్ కమిటీ తరపున విప్లవ వందనాలు తెలియజేస్తున్నాము. ఈ సందర్భంగా ముఖ్య అతిథి పర్సనల్ మేనేజర్ డీజీఎం పర్సనల్ అశోక్ గారు మాట్లాడుతూ సిఐటియు నాయకులు ఇలాంటి సమాజ సేవా కార్యక్రమాలు చేయడం చాలా అభినందనీయమని ఇలాంటి రక్తదాన శిబిరాలకు సింగరేణి యాజమాన్యం కూడా ఎల్లవేళలా తమ వంతు సహకారం అందిస్తుందని సింగరేణి తరపున కూడా ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. అనంతరం జనరల్ సెక్రెటరీ తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే స్వాతంత్రకాంక్షతో బ్రిటిష్ పాలకులను గడగడలాడించి వెన్నులో వణుకు పుట్టించిన భగత్ సింగ్ ను ఉరి తీయడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన దినోత్సవం జరుపుకున్నారని సిఐటియు రాష్ట్ర కమిటీ అన్ని జిల్లాల్లోనూ వివిధ రకాల కార్యక్రమాలు రక్తదానాలు కాగడాల ప్రదర్శన క్విజ్ పోటీల వంటివి నిర్వహిస్తున్నారని అందులో రక్తహీనతతో బాధపడే ప్రజలను కాపాడే విధంగా చేసిన ప్రయత్నం విజయవంతమైందని అన్నారు. అనంతరం తల సేమియా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు కాసర్ల. శ్రీనివాస్ మాట్లాడుతూ సుమారు జిల్లాలో 800 కు పైగా తల సేమియా బాధితులు ఉన్నారని వారి కోసం జిల్లా అంతట చేస్తున్న రక్తదాన శిబిరాలకు యాజమాన్య సహకారంతో పాటు యూనియన్ సహకారము మరియు చీ+రా శ్రీమతి భువనేశ్వరి గారు తమ యొక్క మదర్ థెరీసా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో తమ వంతు సహకారం అందించడం చాలా అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు కార్మికులు కార్మికేతరులు 80 నుండి 100 లోపు వరకు పాల్గొనడం జరిగినది. భువనేశ్వర్ , మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తప్పకుండా రక్తదానం చేయాలని దాని వలన వారికి మళ్ళీ కొత్త రక్తం రావడం కాక ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కూడా ఉంటాయన్నారు. బ్రాంచ్ నాయకులు మాట్లాడుతూ ఈరోజు రక్తదానం చేసిన వారికి, వారి యొక్క కుటుంబాలకి ఆయురారోగ్యాలతో జీవిస్తూ మీ తోటి కార్మికులను ప్రజలను కాపాడుట కొరకు మీరు ఎల్లవేళలా ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నాము. సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు మందమరి బ్రాంచ్.



## అమరులకు వందనం ... మీ త్యాగం మరువదు భరత జాతి

**( కవ్వాల సురేందర్, ప్రజా తీర్పు, వేములవాడ) మార్చి 23 :**

భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 95వ, వర్ధంతి మరియు అమరవీరుల దినోత్సవం సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ " స్వాతంత్రోద్యమంలో బ్రిటిష్ వారి చేతిలో మరణించిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల త్యాగాలను స్మరించుకునేందుకు మన దేశంలో ఏటా మార్చి 23న అమరవీరుల (షాహిద్ దివస్ ) దినోత్సవం నిర్వహిస్తున్నారని, భారత దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వారు చేసిన సాహసాలు దేశ యువతకు ప్రేరణగా నిలిచాయని, భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల పేర్లు వింటేనే భారతీయుల రక్తం దేశభక్తితో ఉప్పొంగిపోతుందని, అలాంటి దేశభక్తులను ఉరి తీసిన రోజు నేడు అని, 23 మార్చి 1931న అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం వారిని ఉరితీసిందని, 17 డిసెంబర్ 1928 న బ్రిటన్ అధికారి శాండర్స్ ను హత్య చేయడం, పార్లమెంట్ లో బాంబులు వేయడం వంటి కారణాలను చూపి ముగ్గురిని ఉరితీశారని, ఈ నేపథ్యంలోనే ప్రతిఏటా ఆ రోజును అమరవీరుల దినోత్సవం (షహీద్ దివస్) గా జరుపుకుంటారని, భారతదేశ స్వాతంత్ర్య పోరాటం కేవలం రాజకీయ పోరాటంతోనే కాదు, లక్షలాదిమంది విప్లవకారుల ప్రాణ త్యాగాలతోనూ ముడిపడి ఉందని, ఎంతోమంది వీరులు నిష్సంకోచంగా, తృణప్రాయంగా భారతమాత కోసం ప్రాణాలర్పించారని, అలాగే భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు సైతం దేశ స్వేచ్ఛ కోసం సంతోషంగా ప్రాణాలను త్యాగం చేశారని, వారి ప్రాణ త్యాగాలతో స్వాతంత్ర పోరాటం మరింతగా విజృంభించిందని, వారి త్యాగం భారత్ విముక్తికి బాటలు వేసిందని,వారిని ఉరితీశారని తెలుసుకున్న ప్రతి భారతీయుడు కథం తొక్కాడని, లక్షలు, కోట్లుగా రోడ్డుపైకి వచ్చి ఆందోళనకు దిగారని, ఎట్టకేలకు బ్రిటిష్ సామ్రాజ్య మెడలు వంచి దేశానికి విముక్తి కల్పించారని, అందుకే ప్రతి ఏడాది మార్చి 23న అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటారని" పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రశ్నిస్తే అరెస్టులు... ప్రజల కోసం పోరాడితే నిర్బంధం ఇదే కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన: శ్రీరాములు అందెల

**( వైయాదగిరి మహేశ్వరం ప్రజా తీర్పు రిపోర్టర్)... మార్చి.23**

మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్ మండల కేంద్రంలో.. శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, అరాచక పాలనకు వ్యతిరేకంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు నాయకత్వంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టిన సందర్భంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు పోలీసులు ముందస్తు చర్యలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు ని మీర్పేట్ పోలీసు సిబ్బంది ముందస్తు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యాన్ని కాపాడతామని చెప్పే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం అదే ప్రజాస్వామ్యాన్ని అణిచివేస్తోందని ఆరోపించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ప్రజలకు న్యాయం చేయాలనే లక్ష్యంతో బీజేపీ ప్రజా పోరాటాలు కొనసాగిస్తుందని, వాటిని అణచివేయాలని ప్రయత్నిస్తే ప్రజలు అన్నింట



## డ్రైనేజీ లింక్ ప్రజలు ఇబ్బంది రంగంలోకి సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ రవి మాదిగ

### దగ్గరఉండి సమస్యను పరిష్కరించిన కల్వకోల్ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ రవి మాదిగ

**(వై యాదగిరి మహేశ్వరం ప్రజా తీర్పు రిపోర్టర్)...మార్చి.23**

మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని కల్వకోల్ గ్రామంలో.. నాలుగోవ వార్డులో డ్రైనేజీ లింక్ అవ్వడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ రవి మాదిగ దృష్టికి ప్రజలు తీసుకెళ్లడం జరిగింది వెంటనే స్పందించిన సర్పంచ్ స్వయంగా తానే రంగంలోకి దిగి డ్రైనేజ్ లీక్ అవుతున్న దగ్గర స్వయంగా సర్పంచ్ సైతం కార్మికుడిలా పనిచేయడం ఆశ్చర్యానికి గురి చేయడం జరిగింది . గ్రామ సర్పంచ్ మంగ శ్రీనివాస్ వార్డ్ మెంబర్ తో కలిసి ఈ యొక్క డ్రైనేజ్ సమస్యను పరిష్కరించినట్టుగా.. తెలియజేశారు గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకొని వస్తే వెంటనే పరిష్కరిస్తామని ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ రవి మాదిగ తెలియజేశారు.

# భద్రగిరికి భద్రత భరోసా కల్పించాలి

- శ్రీరామనవమి సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటనను సిపిఐఎం స్వాగతిస్తుంది
- రామాలయ అభివృద్ధితోపాటు కరకట్ట పునర్ నిర్మాణ పనులు చేపట్టాలి
- ప్రస్తుత అసెంబ్లీలోనే ఐదు గ్రామ పంచాయతీలపై తీర్మానం చేయాలి
- మాడవీధుల అభివృద్ధిలో స్థలాలు కోల్పోయిన పేదలకు శ్రీరామనవమి రోజునే స్థల పంపిణీ చేపట్టాలి
- భద్రాచలం నుండి వెంకటాపురం వరకు రహదారుల నిర్మాణానికి నిధులను విడుదల చేయాలి
- భద్రాచలం కేంద్రంగా ప్రభుత్వమే ఇసుక రీచ్ ను ప్రారంభించేలా మంత్రులు చొరవ చూపాలి
- పాత్రికేయుల సమావేశంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు

**(భూక్య సందీప్, ప్రజా తీర్పు భద్రాద్రి కొత్తగూడెం) మార్చి 23**




భద్రాచలం పట్టణాన్ని పోలవరం ముంపు నుండి కాపాడేందుకు కరకట్ట పున నిర్మాణ పనులను వెంటనే చేపట్టి రామయ్య పట్నానికి భద్రత కల్పించాలని ప్రస్తుతం నడుస్తున్న అసెంబ్లీ సమావేశాలలోనే ఐదు గ్రామపంచాయతీల విలీనంపై తీర్మానం చేసి భద్రగిరి అభివృద్ధికి భరోసా కల్పించాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 27వ తారీకు శ్రీరామనవమి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచల పర్యటన నేపథ్యంలో సోమవారం సిపిఐఎం కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడారు.

### ముఖ్యమంత్రి పర్యటనను సిపిఐఎం స్వాగతిస్తుంది...

శ్రీరామనవమికి రాష్ట్ర ప్రభుత్వం నుండి పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు తీసుకురావడంతోపాటు ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం పర్యటనను సిపిఐఎం స్వాగతిస్తుంది.

### కరకట్ట పునర్మించకపోతే రామయ్య పట్నానికి ముప్పు తప్పదు

భద్రాచలం కరకట్ట పునర్ నిర్మించి శాశ్వత పరిష్కారాన్ని చెప్పకపోతే రామాలయం చుట్టూ చేసే అభివృద్ధి బూడిదలో పోసిన పన్నీరు గానే మిగిలిపోతుంది. వెంటనే కరకట్ట పునర్ నిర్మాణానికి ముఖ్యమంత్రి స్పష్టమైన ప్రకటన చేయాలి

### రామాలయ అభివృద్ధికి ఒకే దశలో నిధులను విడుదల చేసి అభివృద్ధి చేయాలి....

రామాలయం అభివృద్ధి భద్రాచల పట్టణ సుందరీకరణకు 580 కోట్ల రూపాయల ప్రతిపాదన వచ్చిన నేపథ్యంలో ఆ మొత్తం ఒకేసారి మొత్తం నిధులను విడుదల చేసి ఆలయ అభివృద్ధిపై నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలి. మొదటి దశ పనులలోనే భద్రాచలం పట్టణ సుందరీకరణ పనులను సైతం చేపట్టాలి.

### మాడవీధుల అభివృద్ధిలో స్థలాలు కోల్పోయిన పేదలకు న్యాయం చేయాలి......

మాడవీధుల అభివృద్ధి కోసం తమ నివాస భూములను వ్యాపార సముదాయాలను కోల్పోయిన పేదలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద అధికారులు హామీ ఇచ్చిన ప్రకారం ఇంటి స్థలాలను శ్రీరామనవమి రోజునే ముఖ్యమంత్రి చేతుల మీదుగా పంపిణీ చేయాలి. ఇప్పటికే స్థల గుర్తింపుతో పాటు భూ సేకరణ సైతం అధికారులు పూర్తిచేసిన నేపథ్యంలో వెంటనే సేకరించిన భూమిని పేదలకు అందివ్వాలి.

### ప్రభుత్వ ఇసుక రీచ్ ను వెంటనే ప్రారంభించాలి

ఆరు సంవత్సరాలుగా భద్రాచలం కేంద్రంగా ఇసుక రీచ్ ప్రారంభం కాకపోవటానికి ప్రధానంగా అధికార పార్టీకి చెందిన నాలుగు వర్గాలు నాలుగు గిరిజన సొసైటీలను నమోదు చేసుకోవడమేనని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో మంత్రులు జోక్యం చేసుకొని భద్రాచలం కేంద్రంగా ప్రభుత్వ ఇసుక రీచ్ ను ప్రారంభించి పట్టణ ప్రజలకు ఉచితంగా ఇసుకను అందించాలి. ఇసుక కొరతతో భవన నిర్మాణ కార్మికులు పనులు లేక వలసపోయే పరిస్థితులు ఏర్పడుతున్న నేపథ్యంలో ఈ సమస్యకు ప్రభుత్వమే పరిష్కారం చూపించాలి.

### భద్రాచలం నుండి వెంకటాపురం వరకు రోడ్డు ల మరమ్మతులు చేపట్టాలి

భద్రాచలం నుండి వెంకటాపురం వరకు 100 కిలోమీటర్ల మేర రహదారులు పూర్తిగా ధ్వంసం అయిపోయిన నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించి శ్రీరామ నవమి రోజునే పనులు ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలి. రోడ్డులు ధ్వంసం అవడంతో అంబులెన్స్ కూడా వచ్చే పరిస్థితి కూడా లేకుండా పోతున్న ప్రభుత్వం చూసి చూడనట్టు వ్యవహరించడం సరైనది కాదు.

### ఐదు పంచాయతీల విలీనంతోనే భద్రాచలం కి భరోసా

ఆంధ్రలో కలిపేసిన ఐదు గ్రామపంచాయతీలను భద్రాచలంలో విలీనం చేస్తేనే భద్రాచలం అభివృద్ధికి భరోసా కలుగుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ ఎంకటేశ్వర్లు స్పష్టం చేశారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు నడుస్తున్న నేపథ్యంలో వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఐదు పంచాయతీల తీర్మానం చేసి కేంద్రానికి పంపించాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఎం సంధించిన అన్ని అంశాలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లాలని కోరారు. అంతేకాకుండా భద్రాచలంలో నెలకొన్న సమస్యలపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లేందుకు అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు చొరవచూపి సిపిఎం బృందాన్ని ముఖ్యమంత్రికి కల్పించాలని మచ్చ పాత్రికేయుల సమావేశంలో కోరారు. ఈ పాత్రికేయుల సమావేశంలో సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు పారెల్లి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి కార్యకర్తల ముందస్తు అరెస్టు

**పెగడపల్లి మార్చ్ 23 (ప్రజా తీర్పు )**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు జిల్లా అధ్యక్షులు శ్రీ రాచకొండ యాదగిరి బాబు గారు పిలుపుమేరకు రాష్ట్ర ప్రభుత్వం అవినీతి అరాచక కమిషన్ల పాలన కొనసాగిస్తూ తెలంగాణ ప్రభుత్వాన్ని నిలదీసేందుకు అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వడం జరిగింది దీంట్లో భాగంగా ముందస్తు అరెస్టు చేయడం జరిగింది భారతీయ జనతా పార్టీ పెగడపల్లి మండల అధ్యక్షుడు పల్లె మోహన్ రెడ్డి మాజీ మండల ప్రెసిడెంట్ గంగుల కొమురెల్లి ప్రధాన కార్యదర్శి తోడేటి గట్టయ్య కొత్తూరు బాబు బీజేవైఎం మండల ప్రెసిడెంట్ జక్కుల హరీష్ మాజీ ఓబీసీ మండల్ ప్రెసిడెంట్ పోరెడ్డి మల్లేశం

## అమరవీరుడు భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా నివాళులు.

**(వై యాదగిరి మహేశ్వరం ప్రజా తీర్పు రిపోర్టర్)... మార్చి.23**



మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలోని జల్ పల్లి జిహెచ్ఎంసి పరిధిలోని శ్రీరామ్ కాలనీలో..1931 మార్చి 23న బ్రిటిష్ అధికారులు ఉరితీసిన అమరవీరుడు భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. తన సహచరులైన సుఖదేవ్ థాపర్ మరియు శివరాం రాజగురు తో కలిసి,కేవలం 23 ఏళ్ల వయసులోనే లాహోర్ జైలులోఆయన ఉరితీయబడ్డారు. ఈ రోజును 'అమరవీరుల దినోత్సవం' (అమరవీరుల దినోత్సవం)గా దేశవ్యాప్తంగా పాటిస్తూ,వారి త్యాగాలను స్మరించుకుంటున్నారు. భగత్ సింగ్ చూపిన దేశభక్తి, ధైర్యసాహసాలు భారత యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు ఎస్. శాంత్ కుమార్ మాట్లాడుతూ,అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మర్చిపోలేమని,వారి ఆశయాలను కొనసాగించడం ప్రతి భారతీయుడి బాధ్యత అని పేర్కొన్నారు.

# దర్జాగా ఇటుకబట్టీల దందా

- వాయు కాలుష్యంతో నరకం చూస్తున్న ప్రజలు
- ఇష్టారాజ్యంగా ఇటుక బట్టీల ఏర్పాటు
- అనుమతి లేని, బట్టీలపై చర్యలేవి...?
- నిబంధనలను పట్టించుకోని బట్టీలను తక్షణమే సీజ్ చేయాలి
- జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పి ఓ కు సామాజిక సేవకులు కర్నె బాబురావు వినతి

**(భూక్య సందీప్, ప్రజాతీర్పు భద్రాద్రి కొత్తగూడెం) మార్చి23**



అశ్వాపురం మండలంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీల ఏర్పాటుతో సమీప గ్రామాల ప్రజలు వాయుకాలుష్యంతో నరకం చూస్తున్నారని, యదేచ్ఛగా కొనసాగుతున్న ఇటుక బట్టీలపై అధికారులు తక్షణ మే చర్యలు తీసుకోవాలని... డిమాండు చేస్తూ, సామాజిక సేవకులు కర్నె బాబురావు సోమవారం జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పిఓ కు వేరువేరుగా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. అనంతరం బాబురావు మాట్లాడుతూ, వాస్తవానికి ఇటుక బట్టి నిర్వహణకు భూగర్భగనులు, రెవిన్యూ, నీటిపారుదల, పంచాయితీరాజ్,, అటవీ కాలుష్య నియంత్రణ మండలి, విద్యుత్ శాఖ, నుంచి అనుమతులు తప్పకుండా తీసుకోవాలని, ముందుగా మైనింగ్ నుండి బ్రిక్లిన్ సర్టిఫికెట్, తీసుకొని వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా తాసిల్దార్ నుంచి అనుమతి తీసుకుని నాలా వచ్చిన తర్వాత బట్టిలను ఏర్పాటు చేసుకోవాలని, కానీ ఇటుకబట్టీల నిర్వాహకులు ఇవేమీ పట్టించుకోకుండా ధనారనే ధ్యేయంగా ఇటుక బట్టీలు నిర్వహిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి అనుమతుల్లేకుండా కొనసాగుతూ కలుషిత వాతావరణానికి కారణమవుతున్న ఇటుక బట్టీలపై చర్యలు తీసుకోవటంలో అధికారులు తాత్సారమెందుకు చేస్తున్నారో సమాధానం చెప్పాలని, బాబురావు ప్రశ్నించారు. ఇటుక బట్టీల నిర్వహణతో మొండికుంట, తుమ్మల చెరువు, సర్వాయిపాడు బంజర, గొల్లగూడెం, సీతారాంపురం గ్రామాల ప్రజలు వాతావరణ కాలుష్యం తో తీవ్ర అనారోగ్యాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు ఇప్పటికే పలుమార్లు ఫిర్యాదులు చేసినా కనీస పట్టింపు లేదని వాపోయారు. ఇటుక బట్టీల యజమానుల నిర్వాకంతో వ్యవసాయ పంటలు కూడా ధ్వంసమవుతున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వ, అటవీ భూముల్లో అక్రమంగా బట్టీలు నిర్వహిస్తున్నా,రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తుండటం వెనుక ఆంతర్యమేంటో చెప్పాలన్నారు. మండలంలోని పలు గ్రామాలలో ప్రభుత్వ భూమిలోఇష్టారాజ్యంగా బట్టీలు నడుపుతుండగా, ఈదురు గాలులకు బూడిద ఇళ్ళలోని నీటిపై పడుతుండగా, అనేక సమస్యలు తలెత్తుతున్నాయని ఆరోపించారు. దీనిపై అధికారులకు పలు మార్లు ఫిర్యాదు చేశామని, స్పందన కరువు వవ్వటంతో ప్రజావాణిలో ఐటీడీఏ పీవో, కలెక్టర్ కు ఫిర్యాదు చేశామని తెలిపారు. గ్రామాలలో రోజు రోజుకు ఇటుక బట్టీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. నిబంధనల ప్రకారం పలుశాఖల నుండి తీసుకున్న అనుమతుల మేరకు కాకుండా ఇష్టానుసారంగా ఇటుక బట్టీలు ఏర్పాటు చేసి లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నా అటు వైపు కన్నెత్తి చూసే తీరిక అధికారులకు లేకపోవడంతో బట్టీలయజమానులు ఆడిందే ఆటగా తయారైందని విమర్శించారు. ఇతర రాష్ట్రాల నుంచి ఉపాధి కోసం వచ్చిన వలస కార్మికుల చేత వెట్టి చాకిరీ చేయిస్తూ శ్రమ దోపిడికి పాల్పడినా,చిన్న పిల్లల చేత పని చేయిస్తూ బాల కార్మిక చట్టాలను తుంగలో తొక్కినా ఎవరూ పట్టించుకోకుండా, ఇక్కడ పనిచేసే కార్మి కులకు కనీస సౌకర్యాలు కలిపించకుం డా వలస కార్మికులతో పెట్టి చాకిరీ చేయిం చుకోవడంతో కార్మికులు దుర్భర జీవి తాలు గడుపుతున్నారని, పని చేసిన కడుపునిండా తిండి నింప కుండా పిల్లల్ని సైతం బాల కార్మికులుగా మారుస్తున్నారన్నారు. వారి బాల్యాన్ని ఇటుక బట్టీల్లో బందీ చేస్తూ చిన్నారుల జీవితాలను చిదిమేస్తున్నారని ధ్వజ మెత్తారు. ఇంత జరుగుతున్నా పర్యవేక్ష ణ చేయాల్సిన అధికారులు నిమ్మకు నీరె త్తినట్లుగా వ్యవహరిస్తూ ఇటుక బట్టీల వ్యాపారు లకు అండదండగా అంటున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయన్నారు. ఇదిలా ఉంటే రహదారి పక్కనే ఇటుక బట్టీలు ఉండడంతో వాటికి వినియోగించే బూడిద,బొగ్గు,ఊక పదార్థాలను వినియో గించడంతో పూర్తిగా వాతావరణ కాలుష్యం ఏర్పడి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని, అంతేకాకుండా ఇటుక బట్టీల కాల్చడం కోసం కలప అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతుందన్నారు. టన్నుల కొద్దీ కలపను ఇటుక బట్టీలకు తరలతున్న కనీసం ఫారెస్ట్ అధికారులకు పట్టింపేలేదన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ఇటుక బట్టీల దందాపై కొరడా జూలిపించి అనధికార బట్టీలపై చర్యలు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

# పేదలకు ఉచిత వైద్యం అందించడమే ప్రభుత్వ ధ్యేయం

- మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్

**(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) మార్చి 23**



జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని ప్రజాపాలన -ప్రగతి ప్రణాళికలి వంద రోజుల కార్యక్రమంలో భాగంగా మన జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య శాఖ అధికారి ఆదేశాల మేరకు లిప్రాథమిక ఆరోగ్య కేంద్రం పెగడపెల్లి లో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నరేష్ ఆధ్వర్యంలో స్పెషలిస్ట్ డాక్టర్లచే నిర్వహించిన క్యాంపును ఈ రోజు స్థానిక సర్పంచ్ ఓరుగల అరుణ శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ అనంతరం చైర్మన్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రజా పాలన లో పేదలకు అన్నివిధాల ఆరోగ్యసేవలు ఉచితంగా అందిచలానే లక్ష్యం తో స్పెషలిస్ట్ వైద్యులతో అన్ని మండలకేంద్రాలలో ప్రత్యేక వైద్య శిబిరలు నిర్వహించడం తో నిరుపేదలకు అన్నివిధాల వైయిద్య సేవలు ఉచితంగా అందుతున్నాయన్నారు అలాగే ఎస్సి ఎస్టీ వికలాంగుల మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ గారి సహకారం తో రాబోవు రోజుల్లో పేదలందరికి మెరుగైన సేవలు అందుబాటులో ఉండేలా చేస్తామన్నారు మండల కేంద్రం లో ని పిఎస్సి లో స్పెలిస్ట్ డాక్టర్ లు జనరల్ మెడిసిన్ గైనకాలాజీ స్పెషలిస్టు . చిల్డ్రన్ స్పెషలిస్టు డెంటల్ ఆర్థోపెటిక్ ఆప్తమాలజీ డాక్టర్లు వచ్చి వైద్యం చేయడం చాలా సంతోషకారం అని అన్నారు ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నరేష్ చాట్ల విజయభాస్కర్ లింగంపల్లి మహేష్ పూసల తిరుపతి చెట్ల కిషన్ ఎల్లయ్య వంశీధర్ రావు ఆరోగ్య సిబ్బంది పలువురు నాయకులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ఎంపీ బలరాం నాయక్‌కు సర్పంచ్ విజ్ఞప్తి

- చెన్నారావుపేట అభివృద్ధికి సహకరించండి.
- గ్రామ సమస్యలపై సుదీర్ఘ చర్చ.. సానుకూల స్పందన.

**చెన్నారావుపేట మార్చి 23 (ప్రజా తీర్పు)**

చెన్నారావుపేట మేజర్ గ్రామ పంచాయతీని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని సర్పంచ్ కంది శ్వేత రెడ్డి, మరియు కంది కృష్ణ చైతన్య రెడ్డి కోరారు. సోమవారం ఆమె నర్సంపేటలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ఎంపీ బలరాం నాయక్లను మర్యాదపూర్వకంగా కలిసి గ్రామాభివృద్ధిపై చర్చించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలో ప్రధానంగా ఉన్న మౌలిక వసతుల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా అంతర్గత రహదారుల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచడం, స్వచ్ఛమైన తాగునీటి సరఫరా మరియు పారిశుధ్య నిర్వహణకు సంబంధించి ప్రత్యేక నిధులు కేటాయించాలని విన్నవించారు.గ్రామ సమస్యల పట్ల ఎమ్మెల్యే, ఎంపీలు సానుకూలంగా స్పందించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని, చెన్నారావుపేట అభివృద్ధికి తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం చైర్మన్‌గా నియమితులైన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు శుభాకాంక్షలు తెలిపి:

కేశంపేట మాజీ జెడ్పీటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి

**షాద్ నగర్,మార్చి23 (ప్రజా తీర్పు ప్రతిని):**



తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం చైర్మన్‌గా నియమితులైన షాద్‌నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ ప్రమాణ స్వీకారం సందర్భంగా ఆయనను ప్రత్యేకంగా కలుసుకున్న కేశంపేట మాజీ జెడ్పీటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.గాంధీభవన్ లో ఆయనను కలుసుకుని శాలువాతో సన్మానించి పూల మొక్కను అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..పార్టీకి,ముఖ్యంగా ఓబీసీ వర్గాల అభివృద్ధికి శంకర్ గారి నాయకత్వం ఎంతో దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడంలో ఆయనకు ఉన్న అనుభవం,కృషి ఈ కొత్త బాధ్యతలో మరింత ప్రతిఫలిస్తుందని తెలిపారు.అలాగే,శంకర్ ఈ పదవిలో విజయవంతంగా పనిచేసి పార్టీకి,ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తూ మరోసారి శుభాకాంక్షలు తెలియజేశారు..

## రైల్వే ప్రాజెక్టులపై త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవాలి

- నిజామాబాద్ కరీంనగర్ మీదుగా వందే భారత్ రైలు పెల్లెందుకు పనులను వేగవంతం చేయండి
- కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కోరిన ఎంపీ అర్వింద్

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) మార్చి 24**



నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి ఉత్తర తెలంగాణకు సంబంధించిన ముఖ్యమైన రైల్వే ప్రాజెక్టులపై ఇప్పటికే పలుమార్లు కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించిన విషయం తెలిసిందే. అయినప్పటికీ కొన్ని అంశాల్లో ఇంకా నిర్ణయాలు ఆలస్యమవుతున్న నేపథ్యంలో, ఆయన మరోసారి కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ దృష్టికి తీసుకెళ్లారు. నిజామాబాద్ జంక్షన్‌లో పిట్ లైన్ మరియు కోచింగ్ డిపో ఏర్పాటు, పలు రైళ్ల పొడగింపులు అలాగే పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలకు ఆమోదం వంటి అంశాలు ప్రాంతీయ అభివృద్ధికి ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. అంతేగాకుండా నవీపేట్ , ఇందల్వాయి వద్ద అదనంగా =హాదీలు,డిచ్ పల్లి, అమ్మక్కపేట వద్ద =ఖదీల నిర్మాణాల ప్రక్రియను వేగవంతం చేయాలని , జానకంపేట్ వద్ద =ఖదీ విస్తరణ, రైళ్ల పొడిగింపు, నిజామాబాద్, మెట్పల్లి, కోరుట్ల, జగిత్యాల, కరీంనగర్ మీదుగా తిరుపతికి రైళ్లు, నిజామాబాద్ మీదుగా వందే భారత్ ట్రైన్లను త్వరితగతిన అమలు కావాలని కోరారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఈ ప్రాజెక్టులపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరగా నిర్ణయాలు తీసుకోవాలని ఎంపీ అర్వింద్ రైల్వే మంత్రి ని కోరారు. కాగా తాను కోరినట్టుగా ఎడపల్లి వద్ద ఆర్ఓబి నిర్మాణం, డిచ్ పల్లి లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి మంజూరు, ఆర్మూర్ –ఆదిలాబాద్ రైల్వే లైన్ పనుల మంజూరు పట్ల ఆయన రైల్వే మంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు.

## జిల్లాలో ప్రశాంతంగా కొనసాగుతున్న 10వ తరగతి పరీక్షలు: జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్, మర్చి 23: (ప్రజా తీర్పు ):**



జిల్లాలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా కొనసాగుతున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు కల్పించిన మౌలిక సదుపాయాలు, పర్యవేక్షణ ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించారు.పరీక్షలు ఎలాంటి అంతరాయం లేకుండా పారదర్శకంగా, క్రమశిక్షణతో నిర్వహించేందుకు సంబంధిత అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని ఆయన ఆదేశించారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించామని సూచించారు. పరీక్షా కేంద్రాలలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు అమలు చేయాలని, సెల్‌ఫోన్లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను కేంద్రాల్లోకి అనుమతించకూడదని స్పష్టం చేశారు. అలాగే విద్యార్థులను పరీక్ష హాలులోకి అనుమతించే ముందు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖీలలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రేపు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- మున్సిపల్ సిబ్బందినందరినీ పర్మినెంట్ చేయాలి.
- 2వ పిఆర్సిలో కనీస వేతనం రూ.26,000/-లుగా నిర్ణయించాలి.
- మెదక్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.
- సిఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి సంతోష్

**మెదక్, మర్చి 23: ( ప్రజా తీర్పు):**



ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బందినందరినీ పర్మినెంట్ చేయాలనీ 2వ పిఆర్సిలో కనీస వేతనం రూ.26,000/-లుగా నిర్ణయించాలని, వివిధ విభాగాలలో పని చేస్తున్న ఉద్యోగ, కార్మికులందరికి డిఏ అమలు చేయాలని, మరణించిన కార్మికుల దహన సంస్కారాలకు రూ.30,000/లు ఇవ్వాలని, ఐఎఫ్ఎంఐఎస్ ఆన్లైన్ పోర్టల్ లో నమోదు కాని కార్మికుల పేర్లను నమోదు చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్, హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం తదితర సమస్యలను పరిష్కరించాలని అన్నారు. రాష్ట్రంలో మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులకు పిఆర్సిలలో నిర్ణయించిన మినిమమ్ బేసిక్ పేని కనీస వేతనంగా చెల్లిస్తున్న అనవాయితీ ఉంది. కానీ గత ప్రభుత్వం జీవో నెం.60 ప్రకటించినప్పటికీ జీఓలో పేర్కొన్న కేటగిరీల వేతనాలను మున్సిపల్ కార్మికులకు చెల్లించకపోవడంతో 11వ పిఆర్సి నిర్ణయించిన మినిమమ్ బేసిక్ రూ.19,000/-లు, రూ.22,900/-లు, రూ.31,040/-లను కేటగిరీల వేతనాలు మున్సిపల్ కార్మికులకు అమలు కాలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేసి కనీస వేతనాలు చెల్లిస్తామని ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని హామినిచ్చింది. 2 సంవత్సరాలు కావస్తున్నా అమలుకు నోచుకోలేదు. 2వ పిఆర్సి లోనైన కనీస వేతనం రూ.26,000/లుగా నిర్ణయించి కేటగిరీల వారిగా అమలు చేయాలి. వివిధ ప్రభుత్వం శాఖలలోని అమలు చేస్తున్న విధంగా మున్సిపల్ కార్మికులందరికి డిఏ అమలు చేయాలనీ అన్నారు. రేపు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని మున్సిపల్ కార్మికులందరూ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి నాగరాజు నాయకులు ఏసు, రాజు, శేఖర్, ఫిరోజ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆదిత్య శ్రావణ్ సౌత్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్ కి ఎంపిక

- ఆర్థిక సహాయం అందజేసిన మహేశ్వరం నియోజకవర్గం మహిళ విభాగం అధ్యక్షురాలు సమత ప్రకాష్

**(వై యాదగిరి మహేశ్వరం ప్రజా తీర్పు రిపోర్టర్)... మార్చి 23**

మహేశ్వరం నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం నియోజకవర్గం అధ్యక్షురాలు సమతా ప్రకాష్ మాట్లాడుతూ.. ఆదిత్య, శ్రావణ్, లకుసౌత్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్ కి ఎంపిక అయ్యిన సందర్భంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ క్రీడాకారులు ఆదిత్య, శ్రావణ్ ఈనెల కర్ణాటకలోని దావణగేరి యూనివర్సిటీలో 26 నుండి 29 వరకు జరిగే ఇంటర్ యూనివర్సిటీ పోటీలకు ఇద్దరూ క్రీడాకారులు సెలెక్ట్ కావడం జరిగింది. ఉస్మానియా యూనివర్సిటీ నుండి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. ఎంపికైనందువలన వీరిద్దరికీ మహేశ్వరం నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సమతా ప్రకాష్ అభినందించడంతో పాటు వీరికి 10,000 ఆర్థిక సహాయం క్రీడాకారులకు అందించినారు. క్రీడాకారులను ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ భాస్కర్ రెడ్డి , అధ్యక్షులు సురేందర్ , రంగారెడ్డి జిల్లా ఖో ఖో అసోసియేషన్ కోశాధికారి ముత్యాల మహేందర్.



## అభాగ్యులకు కేఎల్ఆర్ ట్రస్ట్ ఆపన్నహస్తం - అనాథాశ్రమానికి రూ.10 లక్షల విరాళం

**(వైయాదగిరి మహేశ్వరం ప్రజా తీర్పు రిపోర్టర్)... మార్చి. 23**

మహేశ్వరం:పేదలు,అభాగ్యులు,అనాథలకు అండగా నిలుస్తూ కేఎల్ఆర్ ట్రస్ట్ మరోసారి తన సేవా భావాన్ని చాటుకుంది.మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌ఛార్జి, కేఎల్ఆర్ ట్రస్ట్ అధినేత కిచ్చెన్న లక్ష్మారెడ్డి నాదర్‌గుల్ గ్రామంలోని మాతృదేవోభవ అనాథాశ్రమంకు రూ.10 లక్షల విలువైన భవన నిర్మాణానికి అవసరమైన ఇనుము,ఇతర మెటీరియల్‌ను అందజేశారు.ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ,పేదలకు,అభాగ్యులకు,విద్యార్థులకు సేవ చేసే అవకాశం కలగడం తన అదృష్టమని తెలిపారు.జీవితాంతం సమాజంలోని బలహీన వర్గాలకు సహాయం అందిస్తానని పేర్కొన్నారు.అనాథాశ్రమంలో నివసిస్తున్న అభాగ్యులు,నిరుపేదలు,మతిస్థిమితం లేని వారికి ఆశ్రయం కల్పిస్తున్న నిర్వాహకులు గట్టు గిరి సేవలను ఆయన అభినందించారు.గతంలో ఆశ్రమాన్ని సందర్శించిన సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఈ సహాయం అందించినట్లు తెలిపారు.రూ.10 లక్షల విలువైన మెటీరియల్ అందడంతో ఆశ్రమ నిర్మాణ పనులు వేగవంతం అవుతాయని నిర్వాహకులు గట్టు గిరి సంతోషం వ్యక్తం చేస్తూ కేఎల్ఆర్ ట్రస్ట్‌కు కృతజ్ఞతలు తెలిపారు.సేవకుడే నాయకుడు: కిచ్చెన్న లక్ష్మారెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని నాదర్‌గుల్ కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.ఓట్ల కోసం కాకుండా నిజమైన సేవ కోసం కేఎల్ఆర్ ట్రస్ట్‌ను స్థాపించి పేదలకు అండగా నిలుస్తున్నారని కొనియాడారు.అలాగే పేద విద్యార్థుల అభివృద్ధి కోసం లీడ్ ఇండియా ద్వారా నైపుణ్య శిక్షణ అందిస్తూ ఏపీజే అబ్దుల్ కలాం ఆశయాలను కొనసాగిస్తున్నారని గుర్తు చేశారు.



## అసెంబ్లీ ముట్టడి అడ్డుకున్న పోలీసులు - మహేశ్వరం బిజెపి నేతల అరెస్టులు

**(వై యాదగిరి మహేశ్వరం ప్రజా తీర్పు రిపోర్టర)**

తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రామచంద్ర రావు పిలుపు మేరకు నిర్వహించిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని అడ్డుకోవడంపై బిజెపి మహేశ్వరం మండల శాఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని,ఆ వైఫల్యాలను ఎండగట్టడానికే ఈ నిరసన కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు.అయితే,ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలియజేస్తున్న బిజెపి నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి,బలవంతంగా మహేశ్వరం పోలీస్ స్టేషన్‌కు తరలించారని విమర్శించారు. ప్రజల గొంతుకను అణగదొక్కే ప్రయత్నంగా ఈ చర్యలను అభివర్ణించిన బిజెపి నాయకులు, అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో నిరసన హక్కును కాలరాయడం దారుణం.ఎన్ని అరెస్టులు చేసినా ప్రజల పక్షాన బిజెపి పోరాటం ఆగదు అని వారు స్పష్టం చేశారు.అరెస్టు చేసిన వారిలో మండల అధ్య క్షుడు తెలగమల యాదీష్,బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుండే వెంకటేష్,బిజెపి రంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పోతర్ల సుదర్శన్.

## సొంత జాతికే న్యాయం చేయలేని ఎమ్మెల్యే షాద్ నగర్ ప్రజలకు ఏం న్యాయం చేస్తాడు.?

- కుమ్మెర గ్రామం ఘటనలో నిందితులైన రెడ్లకు మద్దతుఇచ్చినందుకు ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్ కు బహుమతిగా ఓబీసీ చైర్మన్ పదవి దక్కింది
- పదవులు తాత్కాలికమైనవి ప్రజలు శాశ్వతం ఎమ్మెల్యే.

**షాద్ నగర్,మార్చి23(ప్రజా తీర్పు ప్రతినిధి):**



కుమ్మెర గ్రామంలో రెండు నెలల పసిపాప ప్రాణాలు తీసిన నిందితులు రెడ్లను దోషిగా నిలబెడుతూ విశారదన్ మహారాజు,ప్రజా సంఘాల సహకారంతో దోషిగా నిలబెడితే వారికి మద్దతుగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిందితులకు మద్దతు ఇస్తూ పసిపాప ప్రాణాలు పోవడానికి నిందితులకు ఎలాంటి సంబంధం లేదు అని చెబుతూ విశారదన్ మహరాజ్ ప్రజా సంఘాలు కలిసి రాజకీయాలు చేస్తున్నాయని,నిందితులను నేరం చేయలేదని మాట్లాడారు.దానికి బహుమతిగా 35 రోజుల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ఓబీసీ చైర్మన్ పదవి బహుమతి ఇచ్చారు.



## యాసంగి సీజన్ ధాన్యం కొనుగోలుకు సన్నాహాలు చేయాలి

### జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్, మర్చి 23:(ప్రజా తీర్పు ):**

జిల్లాలో రబీ సీజన్ ధాన్యం కొనుగోలుకు సన్నాహాలు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ, పౌర సరఫరా, అటవీ, శ్రీ శిశ సంక్షేమ శాఖలు అధికారులందరితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. జిల్లాలో రబీ సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సన్నాహాలు చేయాలని అధికారులు ఆదేశించారు. ఏప్రిల్ 15 నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలని సూచించారు. యాసంగి (రబీ) లో 4,45,466 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని స్వీకరించడానికి లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు మెదక్ జిల్లాలో వన మహోత్సవంలో కార్యక్రమంలో లక్ష్యంగా మొక్కలు నాటి వాటి సంరక్షించాల్సిన బాధ్యత అధికారుల ది అన్నారు. ఈ సంవత్సరం వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లాకు 31.7 లక్షల మొక్కలు నాటాలని నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పటిష్ట కార్యచరణ తో సిద్ధంగా ఉండాలన్నారు. జూలై మొదటి వారంలో ప్రారంభించే ఈ కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నర్సరీలలో ఎక్కడెక్కడ మొక్కలు లభ్యమవుతాయి ఏ ఏ మొక్కలు నాటాల్సి ఉంటుంది అలాగే 2027 టార్గెట్, 2028 లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిక అనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. బాల్యవివాహాలు నిషేధించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. తక్కువ బరువు, ఎత్తు కలిగిన చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందించాలన్నారు. తక్కువ బరువు, ఎత్తు ఉన్న పిల్లల్ని గుర్తించి పరిత వెతిన సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి , ఇతర దరఖాస్తులను పరిశీలించి శాశ్వతంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, అధికారులు పాల్గొన్నారు.



## ఓటర్ జాబితా తయారీలో జాగ్రత్తలు తీసుకోవాలి

**మెదక్, మర్చి 23: (ప్రజా తీర్పు ):**

మెదక్ మండలంలో 64 పోలింగ్ స్టేషన్లకు గాను 64 మంది బూత్ లెవెల్ అధికారులు, హాజరయ్యారని తెలిపారు. అనంతరం ఓటర్ జాబితా తయారీలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విధుల నిర్వహణపై అవగాహన కల్పించారు. ఫారం - 6, 7, 8ల ప్రాధాన్యత, ఓటర్ల నమోదు విధానం, ఓటర్ జాబితాలో కచ్చితత్వం, డిజిటల్ టూల్స్ వినియోగం, ఎన్నికల నియమావళిపై అవగహన వంటి అంశాలపై దృష్టి సారించాలని ఆర్డీవో సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ తాసిల్దార్ లక్ష్మణ్ బాబు డిప్యూటీ తాసిల్దార్ మహేందర్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.




## ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్

**మెదక్, మర్చి 23: (ప్రజా తీర్పు ):**

మెదక్ చట్టపరమైన మార్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం అందించడమే పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, వివాదాలు, పోలీస్ సంబంధిత ఇబ్బందులను నేరుగా ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారులతో వ్యక్తిగతంగా మాట్లాడిన ఎస్పీ, వారి సమస్యలను సమగ్రంగా తెలుసుకుని, అందిన ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించారు. తక్షణ పరిష్కారం కోసం సంబంధిత సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్‌ఇన్‌స్పెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొన్ని అంశాలపై సంబంధిత ఎస్‌హెచ్‌ఓలతో నేరుగా ఫోన్‌లో మాట్లాడి వేగవంతమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతూ ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకం రోజురోజుకు మరింత పెరుగుతుందని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి పైరవీలు అవసరం లేకుండా నేరుగా పోలీసులను సంప్రదించాలని సూచించారు.

## 48 లక్షల కోట్ల సంపద ఆవిరి



పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు దేశీయ మదుపరులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. గత నెల 28 నుంచి ఇప్పటి వరకు బీఎస్ఈ సెన్సెక్స్ ఏకంగా 10 శాతం లేదా 8,590.8 పాయింట్లు, ఎన్ఎస్ఈ నిఫ్టీ 2,666 పాయింట్లు లేదా 10.58 శాతం చొప్పున పతనం చెందింది. దీంతో బీఎస్ఈలో లిస్టైన కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ విలువ రూ.48,29,041.45 కోట్లు కరిగిపోయి రూ.4,15,21,629.82 కోట్ల కు జారుకున్నది. మార్కెట్ల నష్టాలు సోమవారం కూడా కొనసాగాయి. ఇంట్రాడేలో 2 వేల పాయింట్లకు పైగా నష్టపోయిన సెన్సెక్స్ మార్కెట్ ముగిసే సమయానికి 1,836.57 పాయింట్లు నష్టపోయి 72,696.39 వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 601.85 పాయింట్లు లేదా 2.60 శాతం కోల్పోయి 22,512.65 వద్ద స్థిరపడింది.

# సినిమా రంగంలో రాణించే యువతకు నా ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుంది





- డైరెక్టర్ వేణు ఊడుగుల.
- గ్రామస్థుల ఆధ్వర్యంలో వేణు ఊడుగులకు ఘన సన్మానం.
- ఉప్పరపల్లిని లంబాడిపల్లె తరహాలో తీర్చిదిద్దుతా..
- రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గద్దర్ అవార్డు అందుకోవడం గర్వకారణం పులి దేవేందర్ ముదిరాజ్.

**చెన్నారావుపేట మార్చి 23(ప్రజా తీర్పు)**

సినీ రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని, దర్శకుడిగానే కాకుండా నిర్మాతగానూ రాణిస్తున్న వేణు ఊడుగులను ఆయన సొంత గ్రామమైన ఉప్పరపల్లి గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. ఇటీవల వేణు ఊడుగుల నిర్మించిన 'రాజు వెడ్స్ రాంబాయి' చిత్రం ఘనవిజయం సాధించడంతో పాటు, తెలంగాణ రాష్ట్ర ఉత్తమ సినిమాగా గద్దర్ అవార్డును కైవసం చేసుకుంది. ఈ పురస్కారాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్న వేణును అభినందిస్తూ.. పులి దేవేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, యువకులు జూబ్లీహిల్స్‌లోని ఆయన కార్యాలయంలో శాలువాతో సత్కరించి, స్మారక చిహ్నాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమ సమన్వయకర్త పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. మారుమూల గ్రామం నుండి సినీ పరిశ్రమకు వెళ్లి, కష్టపడి ఈ స్థాయికి ఎదిగిన వేణు ఊడుగుల నేటి యువతకు ఆదర్శప్రాయుడని కొనియాడారు. గ్రామంలోని యువకులను సినీ రంగంలో ప్రోత్సహించేందుకు ఆయన ముందుకు రావడం అభినందనీయమన్నారు. ప్రస్తుత సర్పంచ్ చిలపాక మొగిలి మాట్లాడుతూ.. తన తండ్రి కొమ్మాలు ఆశయాలకు అనుగుణంగా వేణు గ్రామానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. అనంతరం మాజీ సర్పంచ్ పెరుమాండ్ల శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. ఏప్రిల్ 1న గ్రామంలో నిర్వహించే శ్రీరామనవమి వేడుకలకు వేణును ఆహ్వానించగా, ఆయన సానుకూలంగా స్పందించారు. సన్మాన గ్రహీత, డైరెక్టర్ వేణు ఊడుగుల మాట్లాడుతూ భావోద్వేగానికి లోనయ్యారు. తన ఎదుగుదలలో గ్రామస్తుల ప్రోత్సాహం మరువలేనిదని అన్నారు. సినీ రంగంలోకి రావాలనుకునే ప్రతిభావంతులైన యువతకు నా సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది. త్వరలోనే మన గ్రామ ప్రజలతో ఒక సినిమా తీస్తాను. లంబాడిపల్లె గ్రామమే నాకు స్ఫూర్తి అని ఆ తరహాలోనే ఉప్పరపల్లికి మంచి పేరు తీసుకు వస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చీలపాక మొగిలి, మాజీ సర్పంచ్ పెరుమాండ్ల శ్రీధర్ రెడ్డి, ప్రభుత్వ టీచర్ పులి దేవేందర్, ఉడుగుల శ్రీనివాస్, చింతల శ్యామ్ సుందర్ రెడ్డి, ఎండి భాష మీయా, కుక్కల కుమార్, చింతెట్టి క్రాంతి, అందే శంకర్, మెరుగు కుమారస్వామి, ఉడుగుల రిషిత, అనుమండ్ల మధు, బొబ్బల సృజన్, ఎండి గుండ్ల పెల్లి శ్రీనివాస్, పల్లకొండ రవి, పల్ల కొండ ఎల్లస్వామి, శ్రీనివాస్, దామర కొండ రాజు, మధు, లక్ష్మణ్ కోన్ రెడ్డి, వర్షిత్ రాజ్, కుమార్, పులి రంజిత్, రాజు, ఉడుతల రాజు, మండ సందీప్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## మీడియా పేరుతో సోషల్ మీడియా వేదికగా బ్లాక్ మెయిలింగ్ కు పాల్పడుతున్న వారిపై పోలీసులు నిఘా పెట్టి చర్యలు తీసుకోవాలి

**షాద్ నగర్,మార్చి23(ప్రజా తీర్పు ప్రతినిధి):**

మీడియా జర్నలిస్టుల పేరుతో సోషల్ మీడియా వేదికగా కొందరు వ్యక్తులు బ్లాక్ మెయిల్ కు పాల్పడుతున్న వారి పై పోలీసులు నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని టియుడబ్ల్యూజె(ఐజేయు)షాద్ నగర్ డివిజన్ ప్రింట్ మీడియా అధ్యక్షుడు బూర్గుల ఫణీంద్ర,ఉపాధ్యక్షుడు మల్లికార్జున్ నాయక్,రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు ఇలియాజ్,సంయుక్త కార్యదర్శి అల్వాల దర్శన్ గౌడ్,కార్యవర్గ సభ్యులు మహమ్మద్ సమీ,టియుడబ్ల్యూ(ఐజేయు)షాద్ నగర్ లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సమావేశంలో వారు మాట్లాడుతూ..షాద్ నగర్ లో జరుగుతున్న పలు సంఘటనలకు స్పందిస్తూ మీడియాతో మాట్లాడారు. అధ్యక్షులు బూర్గుల ఫణీంద్ర మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో కొంతమంది సోషల్ మీడియా ముసుగులో మోసాలకు పాల్పడుతూ మేకపోతు గంభీర్యం ప్రదర్శిస్తున్న వారిపై పోలీస్ శాఖ వారు గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. సోషల్ మీడియా ముసుగులో బ్లాక్ మెయిల్ కు ప్రదర్శిస్తున్న కొందరి ప్రవర్తనతో నిజాయితీగా పనిచ్చేస్తున విలేకరులకు చెడ్డపేరు వస్తుంది కాబట్టి బ్లాక్మెయిల్ లకు పాల్పడుతున్న వ్యక్తులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సోషల్ మీడియాలో నిత్యం జరుగుతున్న తంతును పోలీసులు నిఘా పెట్టాలని వారు కోరారు.



## సమస్య పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణిలో అందచేసిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రతి మాసింగ్ తెలిపారు

**మెదక్, మర్చి 23: (ప్రజా తీర్పు ):**

సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో కలిసి ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి మొత్తం...... దరఖాస్తులు స్వీకరించి తక్షణ చర్యలకు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. అట్టి దరఖాస్తులను అధికారులు జాప్యం చేయక పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన అన్ని దరఖాస్తులు వచ్చే సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి నాటికి పూర్తిగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సుదూర ప్రాంతాల నుంచి కార్యాలయానికి వచ్చి దరఖాస్తులు ఇస్తున్నారని, అందువల్ల అధికారులు దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. దరఖాస్తుల పరిష్కారంలో పర్యవేక్షణ లోపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు,అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 1 నుంచి కొత్త ఆదాయపన్ను చట్టం.. అమలుకు సిద్ధమైన కేంద్రం

దేశంలో కొత్త ఆదాయ పన్ను చట్టం-2025 (చీవష ×అషేశీఎవ ఝఇ ాాఛ్) ను తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం (ఖఱఅశీఅ +శీఙ్) సిద్ధమైంది. ఈ కొత్త చట్టం ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానుంది. అయితే ఈ మార్పు గురించి ప్రస్తుత పన్ను రిటర్నుల (×ు =వ్బతీఅం) ఫైలింగ్‌పై చెల్లింపుదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు స్పష్టంచేశారు. ఈ ఏడాది ఫైలింగ్ ప్రక్రియ మొత్తం ఇప్పటికే అమల్లో ఉన్న 1961 చట్టం (1961-ాాఛ్) ప్రకారమే కొనసాగుతుందని హామీ ఇచ్చారు. 2025 ఏప్రిల్ 1 నుంచి 2026 మార్చి 31 వరకు ఆర్జించే ఆదాయానికి పాత చట్టం ప్రకారమే పన్నులు లెక్కించి, రిటర్నులు దాఖలు చేయాల్సి ఉంటుంది.

# భగత్ సింగ్ ఆశయాల బాటలో సిపిఎం ఉద్యమాలు కొనసాగిస్తాము

**మెదక్,మర్చి 23: (ప్రజా తీర్పు ):**




భగత్ సింగ్ 95 వ వర్ధంతి సందర్భంగా మెదక్ కేవల్ కిషన్ భవనంలో సి పీ ఎం ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపీఎం జిల్లా కార్యదర్శి కె. నర్సమ్మ,కార్యదర్శి వర్గ సభ్యులు ఏ మల్లేశం మాట్లాడుతూ భగత్ సింగ్ బ్రిటీసు పాలనలో స్వరాజ్య స్థాపన కోసం,వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాడి 23 సంవత్సరాల వయస్సులోనే ఉరి తీయబడిన మహా నాయకుడని కొనియాడారు. భగత్ సింగ్ భారత దేశ స్వతంత్ర సాధన కోసం పోరాడి తమ ప్రాణాలను అర్పించిన నాయకుడన్నారు. అంతరాలు ,వివక్షతకు లేని,దోపిడి లేని సమ సమాజం కావాలని పోరాడి ఉరికొయ్యలకు వెలసిన విప్లవ కిషోరాలు నిజమైన దేశ భక్తులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవులు మనకు దూరమైన రోజని అన్నారు. నిజమైన స్వతంత్రం అంటే కేవలం బ్రిటిష్ పాలకులు మన దేశం నుండి వెళ్ళి పోవడం కాదని,సామాన్యుడు,కార్మికుడు,రైతు, ప్రతి ఒక్కరూ దోపిడీకి గురికాకుండా జీవించడం అని ఆనాడే భగత్ సింగ్ నమ్మాడనిఅన్నాడు. విదేశీ పాలకులు వెళ్లినప్పటికీ ప్రస్తుతం దేశ పాలకులు సామాన్యుడి శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని,రైతు, కూలీల కు నష్టం కలిగించే నిర్ణయాలు చేస్తూ అమలు చేస్తుందన్నారు. సామాన్యుడి జీవిత పరిస్థితి మారాలంటే మార్క్స్ సిద్ధాంతాన్ని అమలు జరపాలని,సమాజ మార్పు కోసం వృతి విప్లవ కారులు అవసరమని భగత్ సింగ్ తేలిపారన్నారు. సమాజ మార్పు కమ్యూనిస్టుల వల్లనే జరుగుతుందని ఆనాడు భగత్ తెలిపారన్నారు. అరెస్టు అయ్యి తను జైలులో ఉన్నప్పుడు తప్పించుకోవడానికి వీలు ఉన్నప్పటికీ తప్పించుకోకుండా ప్రజలకు ,యువకులకు తన స్ఫూర్తి కలిగి ఉండాలని ఆయన అన్నారు. చనిపోయే ముందు వరకు అతను మార్క్స్ రాసిన పుస్తకాలను చదివారన్నారు. భగత్ సింగ్ మతానికి ,కులానికి అతీతంగా పోరాడి దేశం కోసం ప్రాణాలు త్యాగం చేశారన్నారు. నేడు భగత్ సింగ్ త్యాగానికి కొంత మంది మతం రంగు పులుమాలని చూస్తున్నట్లు తెలిపారు. సిపీఎం పార్టీ గా జిల్లాలో భగత్ సింగ్ ఆశయ సాధనలో భాగంగా పోరాటాలు,ఉద్యమాలు నిర్వహించి సమాజ మార్పు కోసం తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు జె. సంతోష్ కుమార్,ఎష్ట్ర అజయ్ కుమార్,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లంతకుంట రామయ్య బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష





- భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి
- అధికారులకు జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశం

**జమ్మికుంట, మార్చి 23 (ప్రజాతీర్పు)**

అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ఈ నెల 27న జరగనున్న శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆలయ ప్రాంగణాన్ని స్వయంగా సందర్శించిన ఆమె, ఉత్సవాలకు వచ్చే భక్తులకు కల్పించాల్సిన కనీస వసతులు, భద్రతా ఏర్పాట్లు, రవాణా సౌకర్యాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్రం నలుమూలల నుండి వేలాదిగా తరలివచ్చే భక్తులకు ఎక్కడా ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ప్రస్తుత వేసవి ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, భక్తుల కోసం ఆలయ పరిసరాల్లో విస్తృతంగా చలువ పందిళ్లు వేయించాలని, మంచినీటి కొరత లేకుండా నిరంతర సరఫరా ఉండాలని అధికారులకు సూచించారు. భక్తుల రద్దీని క్రమబద్ధీకరించేందుకు పటిష్టమైన క్యూ లైన్లు ఏర్పాటు చేయాలని, మహిళలు, వృద్ధులు, చిన్నారులకు దర్శన సమయంలో ఇబ్బంది కలగకుండా చూడాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, మొబైల్ టాయిలెట్ల పరిశుభ్రతను పాటించాలని అధికారులను ఆదేశించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పార్కింగ్ వసతులను సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే తక్షణమే స్పందించేందుకు వీలుగా ఆలయ ఆవరణలో వైద్య శిబిరాలు, సేవలను అందుబాటులో ఉంచాలని ఆరోగ్య శాఖను ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట పోలీసు అధికారులు, ఆలయ ఈఓ, ఆలయ చైర్మన్ డైరెక్టర్లు, రెవెన్యూ సిబ్బంది, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## శ్రీ మాధవనేని రఘునందన్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని బిజెపి నాయకులు ఏడుపాయల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు

**పాపన్నపేట్ / మెదక్, మర్చి 23 ( ప్రజా తీర్పు):**

మెదక్ పార్లమెంట్ సభ్యులు శ్రీ మాధవనేని రఘునందన్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం బిజెపి పాపన్నపేట మండల అధ్యక్షులు వడ్ల సంతోష్ చారి ఆధ్వర్యంలో మండల కమిటీ నాయకులు ఏడుపాయల వన దుర్గ మాత సన్నిధిలో అమ్మవారికి ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వచనాలు తీసుకొని ఆలయ గోపుర సమీపంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాల రాజకీయ చరిత్రలో ఒక ఎంపీ ప్రజలతో మమేకమై ప్రతి చిన్న సమస్యకు స్పందించి ప్రజా సమస్యలు తీర్చడమే జీవిత లక్ష్యంగా పెట్టుకొని ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ దేశంలోనే ఆదర్శ ఎంపీగా వెలుగొందుతున్నారని అలాంటి నాయకులు న భూతో న భవిష్యత?? అని కొనియాడారు అలాంటి జన నాయకులు రఘునందన్ రావు వనదుర్గా మాత ఆశీర్వాదాలతో కలకాలం ఆయురారోగ్య ఐశ్వర్యాలతో ప్రజాసేవలో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు నాగభూషణం లక్ష్మణరావు ఉపాధ్యక్షులు బొక్కల భాగేష్ కోళ్ల మల్లేశం సీతానగర్ మల్లేశం కార్యదర్శులు రాజు నాగరాజు కోశాధికారి చంద్రయ్య బీజేవైఎం శ్రవణ్ ఎల్లేష్ మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.




## పాకిస్థాన్‌కు రావొద్దు! ఏదైనా జరిగితే మా బాధ్యత లేదు

మరో రెండ్రోజుల్లో ప్రారంభం కానున్న పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్)లో ఆడేందుకు విదేశీ క్రికెటర్లెవరూ ఇక్కడకు రావొద్దని ఆ దేశానికి చెందిన మిలిటెంట్ గ్రూప్ జమాత్-ఉల్-అహ్రార్ హెచ్చరించింది. ఇక్కడ భద్రత ఉండదని, ప్రస్తుతం దేశం క్రీడలకు ఆతిథ్యమిచ్చే పరిస్థితుల్లో లేదని తెలిపింది. పీఎస్ఎల్-11 మ్యాచ్‌లను కచ్చితంగా అడ్డుకుంటామని చెప్పిన ఆ గ్రూప్.. ఈ మేరకు విడుదల చేసిన ఓ లేఖలో 'ప్రస్తుతం పాకిస్థాన్‌లో మరీ ముఖ్యంగా బలూచిస్థాన్, ఖైబర్ పంక్తుంఖ్వా ప్రజలు తీవ్ర ఆందోళనకర పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. ఈ ప్రాంతాల్లో పాకిస్థాన్ ఆర్మీ మా బిడ్డలపై రక్తపుటేరులను పారిస్తున్నది. ఇలాంటి సమయంలో పీఎస్ఎల్‌ను నిర్వహించడం పుండు మీద కారం చల్లినట్టే. ఈ సందర్భంగా పీఎస్ఎల్‌లో పాల్గొనబోయే విదేశీ క్రికెటర్లకు ఒక్కటే చెబుతున్నాం. మీరు తక్షణమే టోర్నీని బహిష్కరించండి. ఇక్కడ భద్రత లేదు. క్రికెట్‌కు మేం వ్యతిరేకం కాదు. కానీ పీఎస్ఎల్‌ను మాత్రం కచ్చితంగా అడ్డుకుంటాం. ఒకవేళ మా మాటను బేఖాతరు చేసి మీరు (క్రికెట్ బోర్డులు) క్రికెటర్లను ఇక్కడకు పంపిస్తే వారికి ఏం జరిగినా మా బాధ్యత లేదు. ఈ లీగ్‌కు మాత్రం అడుగడుగునా అంతరాయం కల్గిస్తాం. ఆటగాళ్లను మైదానంలో అడుగుపెట్టనివ్వం' అని హెచ్చరించింది.

# మున్సిపల్ ఎన్నికలతో బిజెపి-ఎమ్మెల్యే గంగుల బంధం బయటపడింది

- పూల పాన్పులో పెట్టి బిజెపికి మేయర్ గిఫ్ట్ ఇచ్చిన గంగుల
- కోట్లాది రూపాయలు దండుకొని బిజెపి ఎదుగుదలకు ఎమ్మెల్యే పరోక్ష సహకారం
- 66డివిజన్లలో పోటీచేసిన కాంగ్రెస్ 14, బిఆర్ఎస్ 9సీట్లకే ఎలా పరిమితం అయ్యాయి
- గెలిచిన, ఓడిన ఎంఐఎం నిత్యం ప్రజాసేవలో తరిస్తుంది
- ఈద్ మిలాప్ కార్యక్రమంలో ఎంఐఎం నగర అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్ వ్యాఖ్యలు



**కరీంనగర్, మార్చి 23 (ప్రజాతీర్పు)**

మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలతో బిజెపికి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కు ఉన్న ఫెవికాల్ బంధం బయటపడిందని, రాజకీయ ప్రయోజనాల కోసమే బిజెపికి చెందిన మంత్రితో, లోపాయికారి ఒప్పందం కుదుర్చుకొని, డిలిమిటేషన్ లో డివిజన్ల ను, బిజెపికి అనుకూలంగా చేయించి, మున్సిపల్ ఎన్నికల్లో కరీంనగర్లో పూల పాన్పులో పెట్టి బిజెపికి మేయర్ గిఫ్ట్ ఇచ్చిన ఘనత ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కే దక్కుతుందని, ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఎద్దేవా చేశారు. సోమవారం నగరంలోని ఎంఐఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈద్ మిలాప్ కార్యక్రమంలో గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికలకు ముందు మెజార్టీ బిఆర్ఎస్ కార్పొరేటర్లను బిజెపి లోకి పథకం ప్రకారం పంపించి, ఫలితాలు వచ్చాక కోట్లాది రూపాయలను, రేకుర్తి ప్రాంతంలోని ఒక ఫంక్షన్ హాల్ వేదికగా, బిజెపి వద్ద దండుకొని కరీంనగర్ సిటీలో బిజెపి ఎదుగుదలకు, ఎమ్మెల్యే గంగుల పరోక్షంగా సహకారాన్ని అందించారని ఆరోపించారు. 66 డివిజన్ల లో పోటీ చేసిన కాంగ్రెస్ 14స్థానాల్లో, 44మంది కార్పొరేటర్లతో ఉండి, 66స్థానాల్లో పోటీ చేసిన బిఆర్ఎస్ కేవలం 9స్థానాలతో సింగిల్ డిజిట్ కు ఎలా పరితమైందని ప్రశ్నించారు. ఇవన్నీ ముస్లిం సమాజం గమనించాలని కోరారు. ప్రజా తీర్పును శిరసావహించి గెలిచిన, ఓడిన ఎంఐఎం నిత్యం ప్రజల్లో ఉండి, సమస్యల సాధన కోసం అలుపెరుగకుండా పోరాటం చేస్తుందన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేయడమే లక్ష్యంగా తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు ఇప్పటి నుంచే కసరత్తు ప్రారంభించినట్లు తెలిపారు. నగరంలోని కొన్ని డివిజన్లలో పార్టీ బలహీనంగా ఉన్న చోట డివిజన్ కమిటీలను హైకమాండ్ ఆదేశాల మేరకు మార్పులు చేర్పులు చేస్తామన్నారు. 6సంవత్సరాల్లో లక్షలాది రూపాయలు ఖర్చు చేసి పార్టీని, అందరి సహకారంతో బలోపేతం చేశామన్నారు. కరీంనగర్ లో దారుస్సలామ్ ఏర్పాటు చేసి, ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. త్వరలో జరుగబోయే పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం అభ్యర్థులు విజయం సాధించాలని ఆకాంక్షించారు. తమ విజ్ఞప్తి మేరకు పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం డివిజన్లలో ఏర్పాట్లు చేసి, ఈద్గాలలో సైతం సకల ఏర్పాట్లు చేసిన, కాంగ్రెస్ ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్కు, మున్సిపల్ కమిషనర్ కు, పోలీసు కమిషనర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, జాయింట్ సెక్రటరీ హాఫిజ్ యూసుఫ్, ఆతిన, ఇబ్రహీం, కార్పొరేటర్ మాజిద్ హుస్సేన్, నాయకులు అజర్ దబీర్, బాబుజానీ, వాజిద్ అలీఖాన్, తాజుద్దీన్, సాజిద్ సురేశ్, సుధాకర్, సలీం తదితరులు పాల్గొన్నారు.

# టార్గెట్ 6.. ఆరో టైటిల్ వేటలో ముంబై, చెన్నై



ఐపీఎల్‌లో అత్యంత విజయవంతమైన జట్లుగా గుర్తింపు పొందిన ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ ఆరో టైటిల్‌పై కన్నేశాయి. ఈ లీగ్ ప్రారంభ దశ నుంచి ఆడుతూ అశేషమైన అభిమానగణాన్ని సాధించుకోవడమే గాక సీజన్ సీజన్‌కూ తమ విలువను పెంచుకుంటున్న అతికొద్ది ఫ్రాంచైజీలలో రెండైన ఈ దిగ్గజ జట్లు.. గత కొన్నాళ్లుగా ఆశించిన స్థాయిలో రాణించలేకపోతున్నా ఈసారి మాత్రం పట్టు విడువొద్దనే లక్ష్యంతో బరిలోకి దిగుతున్నాయి. ముంబైకి ఐదు ట్రోఫీలు (2013, 2015, 2017, 2019, 2020) అందించిన దిగ్గజ సారథి రోహిత్ శర్మ సారథ్య బాధ్యతల నుంచి తప్పుకుని అదే జట్టులో స్టార్‌గా ఎదిగిన ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాకు పగ్గాలు అప్పజెప్పి పెద్దన్న పాత్ర పోషిస్తున్నాడు. ఇక మరోవైపు లెజెండరీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ సైతం ఐదుసార్లు (2010, 2011, 2018, 2021, 2023) సీఎస్‌కేకు ట్రోఫీలను అందించి ఆ జట్టును శిఖరాగ్రాన నిలిపి రుతురాజ్ గైక్వాడ్‌కు తన వారసత్వ బాధ్యతలు అందించినా.. 42 ఏండ్ల వయసులోనూ టీమ్‌కు మార్గదర్శకుడిగా ఉంటూ ఆటగాడిగా తన సత్తా చాటడానికి సిద్ధమవుతున్నాడు. మరి ఈ రెండు జట్లలో ఎవరు 'ఆరో కప్పు' కలను నెరవేర్చుకుంటారనేది ఆసక్తికరం!

### కెప్టెన్లిద్దరిదీ ఒకే లక్ష్యం

నిరుటి సీజన్‌తో తమ ఫ్రాంచైజీలకు పూర్తిస్థాయి సారథ్య పగ్గాలు చేపట్టిన హార్దిక్, రుతురాజ్.. ట్రోఫీయే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఇటీవల నిర్వహించిన ఫ్యాన్స్ మీట్స్‌లో తమ ఫ్రాంచైజీలకు ఆరో ఐపీఎల్ టైటిల్‌ను అందివ్వడమే తమ ముందున్న లక్ష్యమని ప్రకటించారు. హార్దిక్ మాట్లాడుతూ.. 'ప్రస్తుతం నా ముందున్న ఒకే ఒక లక్ష్యం ముంబైకి ఆరో టైటిల్‌ను అందివ్వడమే. అదే సమయంలో ముంబైకి ఉన్న ఘనమైన వారసత్వాన్ని కొనసాగించడం' అంటూ అతడు వ్యాఖ్యానించాడు. ఇక చెన్నై టీమ్ జెర్సీ లాంచ్ ఈవెంట్‌లో రుతురాజ్ మాట్లాడుతూ.. 'అసాధ్యమనేదేదీ లేదు. ఈసారి కచ్చితంగా ఆరో టైటిల్ లక్ష్యంగా ఆడుతాం' అని జట్టు ఉద్దేశాన్ని చెప్పకనే చెప్పాడు. ఈ రెండు జట్లు ప్లేఆఫ్స్‌కు గనుక వస్తే రెండింటిలో ఏదో ఒక జట్టు ఫైనల్‌లో కప్పు కొట్టడం ఖాయం. చరిత్ర చెబుతున్న వాస్తవమిది! 2023లో విజేతగా నిలిచినా 2024లో ఐదో, నిరుడు ఏకంగా పదో స్థానానికి పరిమితమైన చెన్నై.. ఈసారి జట్టులో భారీ ప్రక్షాళన చేసి యువ మంత్రాన్ని జపించింది. ధోనీ, దూబె, రుతురాజ్ వంటి సీనియర్లకు తోడు అయూశ్ మాత్రె, ఉర్విల్ పటేల్, కార్తీక్ శర్మ, డెవాల్డ్ బ్రెవిస్, ప్రశాంత్ వీర్ వంటి ఫ్యూచర్ కోర్ గ్రూప్‌ను తయారుచేసుకుంది.





# ఇద్దరు భర్తల చేతిలో నరకం చూసిన తెలుగు హీరోయిన్.. చివరి రోజుల్లో ఇలా

సినిమా ఇండస్ట్రీలో ఆమె ఒక అందాల తార.. ఎన్నో అద్భుతమైన సినిమాలు చేసి ప్రేక్షకులను మెప్పించింది. ఏకంగా 300సినిమాల్లో నటించి అలరించింది ఆ అందాల తార. కాగా ఆమె నిజ జీవితంలో మాత్రం ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంది. అలాగే ఇద్దరు భర్తలతో విడిపోయి ఒంటరి జీవితం గడిపింది.ఇద్దరు భర్తల చేతిలో నరకం చూసిన తెలుగు హీరోయిన్.. చివరి రోజుల్లో ఇలా సినీ పరిశ్రమలో ఎంతో మంది హీరోయిన్స్ ప్రేక్షకుల మనస్సులో చరగాని ముద్ర వేశారు. కొంతమంది హీరోయిన్స్ సినిమాలతోనే కాదు.. వ్యక్తిగత విషయాల ద్వారా కూడా నిత్యం వార్తల్లో నిలుస్తూ ఉంటారు. కొంతమంది హీరోయిన్స్ రెండు మూడు పెళ్లిళ్లు చేసుకొని ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారిన వారు చాలా మంది ఉన్నారు. ఇక ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న హీరోయిన్ కూడా చాలా ఫేమస్. 300కి పైగా సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఇండస్ట్రీలో ఆమె తోప్ హీరోయిన్.. ఎంతో మంది స్టార్ హీరోల సరేనా నటించి మెప్పించింది. అయితే స్టార్ డమ్ తెచ్చుకున్న ఈ అందాల భామ వ్యక్తిగత జీవితంలో మాత్రం ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కుంది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? ఆమె మరెవరో కాదు బహుముఖ ప్రజ్ఞాశాలి, సీనియర్ నటి రాజసులోచన.



# వేదంలో అల్లు అర్జున్‌తో రొమాన్స్ చేసిన ఈ భామ గుర్తుందా.? నటనకు గుడ్ బై చెప్పి ఇప్పుడు ఇలా

సినీరంగుల ప్రపంచంలోకి చాలామంది హీరోయిన్స్ వస్తుంటారు. కొందరికి పది సినిమాలు చేసినా రానీ క్రేజ్.. మరికొందరికి మాత్రం కేవలం ఒక్క సినిమాతోనే వచ్చేస్తుంది. మొదట్లో చిన్న చిన్న క్యారెక్టర్స్ పోషించిన తారలు.. ఒక్కసినిమాతోనే స్టార్ డమ్ అందుకుంటారు. కానీ అదే గుర్తింపును ఎప్పటికీ మెయింటైన్ చేయలేరు. సినీరంగుల ప్రపంచంలోకి చాలామంది హీరోయిన్స్ వస్తుంటారు. కొందరికి పది సినిమాలు చేసినా రానీ క్రేజ్.. మరికొందరికి మాత్రం కేవలం ఒక్క సినిమాతోనే వచ్చేస్తుంది. మొదట్లో చిన్న చిన్న క్యారెక్టర్స్ పోషించిన తారలు.. ఒక్కసినిమాతోనే స్టార్ డమ్ అందుకుంటారు. కానీ అదే గుర్తింపును ఎప్పటికీ మెయింటైన్ చేయలేరు. ఒకటి రెండు సినిమాలు చేసి ఇండస్ట్రీకి దూరమైపోతుంటారు. స్టార్ హీరోస్ సినిమాల్లో నటించినా.. ఆ తర్వాత ఆఫర్స్ రాక సైలెంట్ అయిపోతారు. అందం, అభినయంతో తొలి చిత్రంతోనే కుర్రాళ్ల క్రష్ గా మారి... ఆ తర్వాత కనుమరుగైన హీరోయిన్లలో దీక్షా సేత్ ఒకరు. ఈ అమ్మడిని రెబల్ సినిమాలో ప్రభాస్ గర్ల్ ఫ్రెండ్.. లేదా వేదం సినిమాలో అల్లు అర్జున్ రిచ్ గర్ల్ ఫ్రెండ్ అంటే మాత్రం ఠక్కున గుర్తుపట్టేస్తారు. వేదం సినిమాలో అల్లు అర్జున్ రిచ్ గర్ల్ ఫ్రెండ్?గా కనిపించింది. ఈ మూవీ తర్వాత తెలుగులో దీక్షాకు మంచి ఆఫర్స్ వచ్చాయి. టాలెంటెడ్ హీరో గోపిచంద్ సరసన వాంటెడ్ మూవీలో మెరిసింది. అలాగే మాస్ మాహారాజా రవితేజ నటించిన నిప్పు, మిరపకాయ చిత్రాల్లో కనిపించింది. ఇవే కాకుండా పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన రెబల్ సినిమాలో నటించింది.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020